హైదరాబాద్ వార్త

# తస్మాత్ జాగ్రత్త...బ్యాంక్ వివరాలు ఎవరికీ చెప్పొద్దు

- నగరంలో రెచ్చిపోతున్న సైబర్ నేరగాళ్లు
- క్రెడిట్, డెబిట్‌కార్డుల సమస్యలు పరిష్కరిస్తామని మెసేజ్‌లు
- ఓటిపిలు చెప్పగానే డబ్బులు కొట్టేస్తున్న కేటుగాళ్లు
- సైబర్ నేరగాళ్లు పట్ల అప్రమత్తంగా ఉండాలంటున్న పోలీసులు



**హైదరాబాద్, ఆగస్టు 4,ప్రభాతవార్త:** ఇటీవల నగరంలో సైబర్‌నేరాలు పెరిగిపోతు న్నాయి. మోసపోయే వాళ్లు ఉన్నన్ని రోజులు మోసం చేసేవారు ఉంటారన్నది ఇటీవల కాలంలో జరుగుతున్న కొన్ని సంఘటనలు చూస్తే అక్షర సత్యం అనిపిస్తుంది. సార్ మేము బ్యాంకు నుండి మాట్లాడుతున్నాం మీ డెబిట్ కార్డు కాల పరిమితి ముగిసింది. కార్డు నెంబర్, పిన్‌నెంబర్ మాకు చెప్తే దానిని పొడిగిస్తాం అంటూ వాటిని సేకరించి నిమిషాల వ్యవధిలో కార్డు నుండి వేలాది రూపాయ లను స్వాహా చేస్తున్నారు. మరికొందరు మీపాన్ నెంబర్‌ను అప్‌డేట్ చేస్తాం. ఆర్‌బిఐ ఉత్తర్వులు మేరకు తప్పకుండా చేయించుకోవాలి మీకార్డు వివరాలు ఇవ్వండని కొందరు, విదేశాల్లో మీ పిల్లలు విద్యాభ్యాసం చేస్తున్నారు కదా.మాట్రస్ట్ తరపున అలాంటి వారికి సహాయం చేస్తున్నాం, మీబ్యాంక్ ఖాతా వివరాలు ఇవ్వండి అంటూ ఖాతా నుండి డబ్బులు డ్రా చేస్తున్నారు. అంతే కాకుండా మీఖాతాలో ఎక్కువ డబ్బు ఉంది కదా. అలాంటి ఖాతాలను బ్లాక్ చేయాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందంటూ మరికొందరు. మీకు విదేశీ లాటరీ తగిలింది లక్షల్లో డబ్బులు వస్తాయి. మినిమం లక్షరూపాయలు వేయండంటూ ఇంకొం దరు ఇలా సామాన్యులను ప్రతిరోజూ ఏదో ఒక ప్రాంతంలో మోసగిస్తునే ఉన్నారు. కొందరు అత్యాశకు పోయి డబ్బును చేతులారా చేజార్చు కుంటుండగా మరికొందరు అవగాహన లేక సైబర్ నేరగాళ్ల చేతుల్లో మోసపోతునా న్నరు.

**ఫిర్యాదులు పరిష్కరిస్తామని నమ్మించి రూ. 95 వేలు కొట్టేసిన సైబర్‌నేరగాళ్లు...**

ఎస్‌బిఐ క్రెడిట్ కార్డుకు సంబంధించిన ఫిర్యాదులను పరిష్కరిస్తామని ఓ వైద్యురాలిని నమ్మించి సైబర్‌నేరగాళ్లకు టోకరా వేశారు. బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్న సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. బంజారాహిల్స్ రోడ్‌నెంబర్ 3లోని శ్రీనికేతన్ కాలనీలో నివాసం ఉంటున్న డా.జివి లక్ష్మీ అనే వైద్యురాలికి ఇటీవల గుర్తుతెలియని వ్యక్తి ఫోన్ చేశాడు. తాను ఎస్‌బిఐలో క్రెడిట్ కారు విభాగం నుంచి కాల్ చేస్తున్నానని, మీకు సంబంధించిన ఫిర్యాదులను గురించి వివరాలు తెలియజేయాలని కోరారు. దాంతో డా. లక్ష్మీ తాను ఇటీవల క్రెడిట్ కార్డు ద్వారా ఆన్‌లైన్‌లో పెట్టిన ఆర్డర్ ఇంకా డెలివరీ కాలేదని చెప్పారు. క్రెడిట్ కార్డు వివరాలు చెబితే వెంటనే సమస్య పరిష్కరిస్తామని నమ్మబలి కిన గుర్తుతెలియని వ్యక్తి తీరుపై అనుమానం వచ్చిన డా.లక్ష్మీ వివరాలు చెప్పనని స్పష్టం చేసింది. అయితే తనకు నేరుగా కార్డు వివరాలు చెప్పాల్సి న అవసరం లేదని, తాను పంపించే "కంప్లైంట్ ఏపీకే" యాప్‌తోపాటు "బేస్.ఏపీకే" యాప్‌లో వివరాలు నమోదు చేస్తే క్రెడిట్ కార్డుకు సంబంధించిన ఫిర్యాదులను పరిష్కరిస్తామని చెప్పాడు. అతడు సూచించిన విధంగా యాప్స్‌లో వివరాలు నమోదు చేయడంతోపాటు ఓటిపి ఎంటర్ చేయగానే డా.లక్ష్మీ అకౌంట్‌లో నుంచి రూ. 95 వేలు డ్రా అయినట్లు మెసేజ్ వచ్చింది. దీంతో అప్రమత్తమైన బాధితురాలు వెంటనే ఎస్‌బిఐ క్రెడిట్ కార్డు కాల్‌సెంటర్‌కు ఫోన్‌చేసి కార్డును బ్లాక్ చేయించారు. ఈమేరకు బాధిత రాలు శుక్రవారం బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేసారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

**ఈమెయిల్స్‌ద్వారా..**

వ్యాపారస్తులు, మహిళలను లక్ష్యంగా చేసుకుంటున్న సైబర్ నేరగాళ్లు కోటి రెండుకోట్ల రూపాయల వ్యాపార టర్నోవర్ ఉన్న కంపెనీల వివరాలు సేకరిస్తున్నారు. కంపెనీ తయారు చేసే ఉత్పత్తుల గురించి తెలుసుకొని తమకు పెద్ద ఎత్తున సరుకు కావాలంటూ ఈమెయిల్స్ పంపి స్తున్నారు. విదేశాల వినియోగదారులుగా పరిచయం చేసుకుంటున్నారు. ఆర్డర్ కావాలంటే కాషన్ డిపాజిట్ నిబంధనలు పెట్టి లక్షలు కొల్లగొడు తున్నారు. ఈవిధంగా మూడు కమిషనరేట్ల పరిధిలో పది కంపెనీల నుండి సుమారు ఇరవై లక్షల రూపాయలు వసూలు చేశారు.

**ఈజాగ్రత్తలు అవసరం..**

మీ ఈ మెయిల్‌కు వచ్చే లింకుల ద్వారా బ్యాంకు వెబ్‌సైట్‌లోకి వెళ్లొద్దు. మొబైల్ ఫోన్, కంప్యూటర్ ఆర్థిక లావాదేవీలు హ్యాకర్లకందకుండా యాంటీవైరస్ ఇన్‌స్టాల్ చేసుకోవాలి. పబ్లిక్‌వైఫై ఉపయోగిస్తూ ఆర్థిక లావాదేవీలు చేయక పోవడం మంచిది. వెబ్‌సైట్లు హెచ్‌టీటీపీఎస్‌తో మొద లవుతున్నాయా లేదా గమనించాలి. అనుమానం వస్తేవెంటనే బ్యాంకుకు ఫోన్‌చేసి వాకబ్ చేయాలి. ఏదైనా మోయిల్‌ను పొరపాటున క్లిక్ చేస్తే వెంటనే ఆవిషయాన్ని బా ్యంక్ అధికారులకు చెప్పి ఖాతాకు సంబంధించిన లావాదేవీలు స్థంబింపచేయాలి.

# నగరంలో పెరిగిపోతున్న డ్రగ్స్ వినియోగం

**డ్రగ్స్ బారిన పడుతున్న యువత**



**హైదరాబాద్, ఆగస్టు 4 ప్రభాతవార్త:** నగరంలో చాపకింద నీరులా డ్రగ్స్ వినియో గం విపరీతంగా పెరుగుతుండడంతో యువకులు మృత్యువుబారిన పడుతున్న సంఘటనలు పెరిగి పోతున్నాయి. డ్రగ్స్ మహమ్మారి వల్ల యువత వింత చేష్టలు, నలుగురిలో ఉన్నా ఒంటరిగానే ఉండడం, పార్టీ ఏదైనా మత్తులో తూగడం వంటి సంఘటనలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. పార్టీలు, పబ్‌లు ఇలా ఎక్కడైనా ఏదో ఒక స్థాయి లో డ్రగ్ వినియోగం పెరగడంతో యువత తల్లి దండ్రులు ఆందోళన చెందుతున్నారు. ఇలా ఎక్క డైనా ఏదో ఒక స్థాయిలో డ్రగ్ వినియోగం జరుగు తోందని అంటున్నారు. స్నేహితులతో కలిసి డ్రగ్స్ తీసుకుని వచ్చి ఇంట్లో ఒంటరి జీవితం గడుపుతు న్నారు. డ్రగ్స్ వినియోగం పెరిగి వింతగా ప్రవ ర్తించిన సంఘటనలతో వారి తల్లిదండ్రులు భయ పడి చికిత్స చేయించడం కోసం వైద్యుల వద్దకు పరుగులు తీసే పరిస్థితి ఏర్పడింది. ఇలాంటి కేసులు గతంలో కంటే 10 నుంచి 15శాతం పెరిగినట్లు వైద్యులు చెబుతున్నారు. స్టిమెలెన్స్, నాన్ స్టిమెలెన్స్ అని రెండు రకాల మాదవ ద్రవ్యాలు ఉంటాయని, ఇందులో నాన్ స్టిమి లెన్స్‌లో మత్తుగా ఉంటారని, కొకైన్, ఎల్‌ఎస్‌డి, ఎండిఎంఏ తదితర స్టిమిలెన్స్ డ్రగ్, హెరాయిన్, కొకైన్, డైజోపియన్, గంజాయ్ తదితర వాటిని నాన్ స్టిమెలెన్స్‌గా పరిగణిస్తామని వైద్యులు చెబుతున్నారు. ఈ డ్రగ్ తీసుకోకపోతే వారిలో విత్‌డ్రాయల్ సింద్రోమ్ చోటుచేసుకుంటాయి. ఈ విధంగా డ్రగ్ తీసుకోవడం వల్ల నిద్ర పట్టదని, కడుపులో నొప్పి, కాళ్ళు చేతులు వణకడం, విరేచ నాలు, బిగ్గరగా ఏడవడం, నోట్లో నుంచి నీరు కారడం వంటి ఇబ్బందులను ఎదుర్కొంటారు. స్టిమెలెన్స్ డ్రగ్స్ వల్ల వేగంగా గుండె స్పందనలు పెరుగుతాయి. గుండె వైఫల్యం చెందడం,డీ హైడ్రేషన్, మూత్ర పిండాలు వైఫల్యం చెందడం, స్ట్రోక్ వంటి ఇబ్బందులువస్తాయి. డీ హైడ్రేషన్ వల్ల చనిపోయే ప్రమాదముందని వైద్యులు వివరి స్తున్నా డ్రగ్స్‌ను ఎక్కువ డోసు తీసుకునే వారికి గుండె జబ్బులు ఉంటే వారికి ఆకస్మాత్తుగా గుండె పోటు వస్తుంది. మితిమీరిన డోసు వల్ల మెదడు నిస్తేజంగా మారడం, ఊపిరితిత్తులకు ఆక్సిజన్ అందకపోవడం, చనిపోవడం వంటి ముప్పు ఉం టుందని వైద్యులు చెబుతున్నారు. చాలా రోజుల పాటు ఎక్కువ మోతాదులో డ్రగ్ తీసుకున్న వారు, సైకోసిస్‌గా మారుతున్నారు. మతిమరుపు, అనుమానం వంటి ఇబ్బందులు పడుతున్నారు. నెలల తరబడి డ్రగ్ తీసుకునే వారు అస్తమానం డల్‌గా ఉంటున్నారు. ఏదో బతకాలి. కాబట్టి బతుకుతున్నట్లు డల్‌గా ఉంటారు. వారిలో ఎలాంటి మోటివేషన్, చలాకీతనం లాంటివి ఉం డవు. ఇలాంటి కేసులను లైఫ్ ఏ మోటివ్ సింద్రో మ్‌గా వ్యవహరిస్తాం. కుటుంబంలో ఎవరికైనా జీన్ ఉంటే వీడ్ మాదక ద్రవ్యాన్ని వినియోగించిన వారిలో బై పోలర్, సిజోఫినియావంటి ఇబ్బంది లను ఎదుర్కొంటున్నారు. ఎండిఎం డ్రగ్ వాడిన వాళు అగ్రెసివ్‌గా ఉంటారు. టీనేజర్లలో ఇరిట బుల్ సింద్రోమ్ ఉండడం,కుటుంబసభ్యులను పట్టించుకోకపోవడం, ఎవరితో సన్నిహితంగా ఉండకపోవడం వంటివి చేస్తున్నారు. ఈ రకం లక్షణాలు టీనేజర్లలో ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఇలాంటి వారు చదవడంలో వెనకబడి ఉంటారు. ఏవిషయాలను పెద్దగా పట్టించుకోరు. ఇష్టా ఇష్టాలు ఉండవు. ఇలాంటివి వారానికి రెండు, మూడు కేసులు వస్తున్నాయి. డ్రగ్స్ తీసుకున్న వారు ఇప్పుడు ఎక్కువ మంది వైద్యులను సంప్రదిస్తున్న కేసులు అధికంగా ఉంటాయని వైద్యులు చెబుతున్నారు.

# వికలాంగులకు సేవలందించడం మహాభాగ్యం

**హర్యానా రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయ**



వికలాంగులకు వీల్‌ఛైర్స్, ట్రైసైకిల్స్ తదితర కృత్రిమ అవయవాలను అందిస్తున్న బండారు దత్తాత్రేయ

**నాంపల్లి, ఆగస్టు 4 ప్రభాతవార్త :** శ్రీ గురుదేవ చారిటబుల్ ట్రస్ట్, ఛైర్మన్ ఆర్.జగదీష్‌కుమార్ ఉభయ తెలుగురాష్ట్రాలతోపాటు జాతీయస్థాయిలో వివిధ ప్రాంతాల్లో దివ్యాంగులకు నిస్వార్థంతో ఉచిత సేవలందించడం హర్షదాయకమని, అందు లోనూ గ్రామీణ ప్రాంతాలలోని వివిధ కారణాలతో కాళ్లు, చేతులు కోల్పోయిన వికలాంగుల సేవ మహాభాగ్యం, భగవంతుడికి సేవతో సమానమని హర్యానా రాష్ట్ర గవర్నరు బండారు దత్తాత్రేయ అన్నారు. శ్రీగురుదేవ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యం లో బొగ్గులకుంటలోని తెలంగాణ సారస్వత పరి షత్తులోని డా. దేవులపల్లి రామానుజరావు కళా మందిరంలో శుక్రవారం మధ్యాహ్నం హిందూ స్థాన్ ఏరోనాటిక్స్ పూర్వ డైరెక్టర్ డా. ఎస్. మల్లా రెడ్డి సభాధ్యక్షతన జరిగిన ప్రత్యేక కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బండారు దత్తాత్రేయ విశ్రాంత కేంద్రప్రభుత్వ విజిలెన్స్ కమిషనర్ కె.వి.చౌదరి, ఆర్.జగదీష్, శంకరనారాయణ తది తరులతో కలిసి ఇప్పటివరకు 25వేలమందికిపైగా వికలాంగులకు సేవలందించి ఈ రోజుఎజ్‌టెక్ ప్రాసెస్ ఆటోమేషన్ కంపెనీ అధ్యక్షుడు రూప్ కుమార్ సౌజన్యంతో కేంద్ర 175మందికిపైగా వికలాంగులకు కృత్రిమ కాళ్లు, వీల్ ఛైర్స్, ట్రై సైకిల్స్, పోలియో కాలిపర్స్, చెవిటి మెషీన్లు, హ్యాండ్ క్రచెస్ అందించి, ట్రస్ట్ పేదలకు ఉచిత వైద్య సేవలు అందిస్తూ ఆత్మవిశ్వాసం పెంపొందింప జేసి వారి, కుటుంబీకుల జీవితాల్లో వెలుగులు నింపడమే కాకుండా వారు తమ పనులను చేసుకొంటూ ఉపాధి పొందేందుకు అవకాశం కల్పించడం అభినందనీయమని వారి సేవలను కొనియాడారు. అలాగే దివ్యాంగులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న వివిధ పథకాలు, రిజర్వేషన్లను అందిపుచ్చుకొని అన్నిరంగాల్లో తమకుతామే సాటని నిరూపించుకోవాలని దత్తాత్రేయ దివ్యాంగులకు సూచించారు.



మాట్లాడుతున్న రాగటి సత్యం మాదిగ,శ్రీకిషన్ మాదిగ తదితరులు

## మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలి

**కంటోన్మెంట్, ఆగస్టు 4ప్రభాతవార్త:** ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ సాధన కోసం ఈ నెలలో చేపట్టనున్న మాదిగల విశ్వరూప మహా సభను విజయ వంతం చేసేందుకు మాదిగ ఉపకులాలన్నీ ఏకం కావాలని ఎమ్మార్పీఎస్ జాతీయ క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ రాగటి సత్యం మాదిగ, ఎం.ఎస్.పి. హైదరాబాద్ జిల్లా ఇన్‌ఛార్జి మంద కుమార్‌మాదిగలు పిలుపునిచ్చారు. గురువారం కంటోన్మెంట్ 7వ వార్డు జయలక్ష్మి గార్డెన్‌లో కంటోన్మెంట్ ఇన్‌ఛార్జి ఇటుక శ్రీకిషన్‌మాదిగ, అజిత్‌కళ్యాణ్, వాల్మీకీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి వారు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగిం చారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద క్రిష్ణమాదిగ నేతృ త్వంలో జరిగే మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేసేందుకు మాద ఉపకులాలన్నీ పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమం లో నాయకులు గణేష్ మాదిగ, మహేశ్ మాదిగ, మంద మధుకర్, శ్రీకాంత్, సునీల్, ప్యాగరి నరి ్సంహ, ఉత్తరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎంపి బండి సంజయ్‌కుమార్‌కు ఘన స్వాగతం



**మైలార్‌దేవ్‌పల్లి, ఆగస్టు 4 ప్రభాతవార్త :** బిజెపి జాతీయ ప్రధాన కార్య దర్శిగా నియమితులై మొదటిసారి ఢిల్లీ నుంచి రాష్ట్రానికి విచ్చేసిన కరీం నగర్ ఎంపి బండి సంజయ్‌కుమార్‌కు శుక్రవారం శంషాబాద్ విమానా శ్రయంలో మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్,జిహెచ్‌ఎంసి కౌన్సిల్ విప్ తోకల శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి నాయకులు ఘన స్వాగతం పలికారు. బిజెపి ప్రధాన కార్యదర్శిగా నియమితులైన బండి సంజయ్‌కు కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



తెలంగాణ కో-ఆపరేటివ్ కన్స్యూమర్స్ ఫెడరేషన్ నూతన ఛైర్మన్ గట్టు తిమప్పను సత్కరించి శుభాకాంక్షలు తెలుపుతున్న అంబర్‌పేట బిఆర్ఎస్ నేత ఎడ్ల సుధాకర్‌రెడ్డి, మహిళా నేత దేవిరెడ్డి విజితరెడ్డి, ఎం.జనార్ధన్, జే.డి.రాహుల్, ప్రణీత్‌రెడ్డి తదితరులు



సమావేశంలో పాల్గొన్న కందగట్ల భిక్షపతి చిక్కా దేవదాస్, తడక యాదగిరి

## చేనేత కార్మికులకు వ్యక్తిగత రుణాలు మాఫీ చేయాలి

**రాష్ట్రచేనేత సహకార సంఘాల సమాఖ్య రౌండ్‌టేబుల్ సమావేశం**

**చిక్కడపల్లి, ఆగస్టు 4 ప్రభాతవార్త:** రాష్ట్ర చేనేత సహకార సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో శుక్రవారం రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా ఉమ్మడి నల్లగొండ జిల్లా చేనేత సహకార సంఘాల అసోసియేషన్ అధ్యక్షుడు కందగట్ల భిక్షపతి హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా సమా వేశంలో పలు డిమాండ్లను ఆమోదించారు. సమావేశంలో చేనేతవర్గాల చైతన్యవేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ చిక్కా దేవదాస్, తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షుడు మచ్చ ప్రభాకర్‌రావు, ప్రొఫెసర్ తడక యాద గిరి, వేముల బాలరాజ్, కూరపాటి రమేశ్, తెలంగాణ రాష్ట్ర సహకార సం ఘాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు. సహకార సంఘాల క్యాష్‌క్రెడిట్ రుణాలు మాఫీ చేయడంలో పాటు సహకార బ్యాంకుల నుండి, ఇతర బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలు వెంటనే మాఫీ చేయాలని, టెస్కో బకాయిలు వెంటనే చెల్లించడంతో పాటు పావలీ వడ్డీ బకాయిలు ఇవ్వాలని, చేనేత కార్మికుల వ్యక్తిగత రుణాలు వెంటనే మాఫీ చేయాలని, చేనేత కార్మికులకు చనిపోయిన 80 సంవత్సరాల వరకు ఎక్స్‌గ్రేషియా రూ.5లక్షల వరకు ఇవ్వాలని, చేనేత కార్మికులకు హెల్త్‌ఇన్స్యూరెన్స్ రూ.5లక్షలు వచ్చే విధంగా హెల్త్‌కార్డు ఇవ్వాలని డిమాండ్ చేశారు. నూలు సబ్సిడీ 40శాతం స్థానంలో నగదుబదిలీ పథకం కింద చేనేత కార్మికులకు, అనుబంధ కార్మికులకు నెలకు రూ.4వేల చొప్పున అమలు చేయాలని, 51 చేనేత సహకార సంఘాల ఎంక్వైరీలను తక్షణమే పూర్తి చేయాలని, చేనేత సహకార సంఘాలకు తక్షణమే ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.

# అక్రమంగా గంజాయిని తరలిస్తున్న ఐదుగురు అరెస్టు

- ఒడిస్సా నుండి నగరానికి అక్రమంగా తరలింపు
- 5 కిలోల గంజాయి, 4 సెల్‌ఫోన్లు, బైక్ స్వాధీనం



మాట్లాడుతున్న రాచకొండ పోలీస్ కమీషనర్ డి.ఎస్ చౌహాన్

**నేరేడ్‌మెట్ ఆగస్టు 4 ప్రభాతవార్త:** ఒడిస్సా నుండి హైదరాబాద్ నగరానికి అక్రమంగా గం జాయి తరలిస్తున్న ఐదుగురు ముఠా సభ్యులను ఎస్వోటి ఎల్బీనగర్,మహేశ్వరం పోలీసులు అరెస్టు చేసారు. శుక్రవారం నేరేడ్‌మెట్‌లోని రాచకొండ పోలీస్ కమీషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పోలీస్ కమీషనర్ డి.ఎస్ చౌహాన్ వివరాలను వెల్లడించారు. నల్ల గొండ జిల్లా నకిరేకల్ పేరక కొండారం ప్రాంతానికి చెందిన పెరుమాళ్ళ రజనికాంత్ (23) సెయింట్ జోసఫ్ కళాశాలలో ఐటిఐ చదువుతున్నాడు. అక్రమంగా గంజాయి తరలిస్తే సులభంగా డబ్బు సంపాదించవచ్చని సామాజిక మాధ్యమం ద్వారా మాధాపూర్, మస్తాన్ నగర్‌కు చెందిన మహ్మద్ సమీర్ (23) ఫోన్ నెంబర్ తీసుకొని పరిచయం చేసుకొని స్నేహితులుగా మారారు. ఈ క్రమంలో ఒడిస్సా నుండి గంజాయి తక్కువ ధరకు తీసుకు వచ్చి నగరంలో ఎక్కువ డబ్బులకు విక్రయం చేయవచ్చని ఆలోచించి వనస్థలిపురంలో ఒక ద్విచక్రవాహనాన్ని దొంగిలించి ఒడిస్సాకు వెళ్లారు. ఇదే క్రమంలో నల్లగొండజిల్లాకు చెందిన వుట్కూరి స్వాతిక్ రెడ్డి (20), బొంగులూరు వద్ద ఇంజనీ రింగ్ చదువుతున్నాడు. సూర్యపేట జిల్లా, మల్లా రెడ్డి గూడెం మండలం, గుడిమల్కపురం గ్రామానికి చెందిన తోడేటి వంశీ (22), గాడిపెల్లి హేమంత్(22)లు పెరుమాళ్ల రజనీకాంత్, మహ్మద్ సమీర్‌లకు డబ్బులు సహాయం చేసారు. అనం తరం చిత్తూరు నుండి ఒడిస్సాలోని మల్కాన్‌గిరి లో 5కిలోల గంజాయిని కొనుగోలు చేసి తిరిగి హైదరాబాద్ నగరానికి పయణమయ్యారు. ఈ క్రమంలో విశ్వసనీయ సమాచారం అందుకున్న అబ్దుల్లాపూర్ పోలీసులు చాకచక్యంగా నిందితు లను పట్టుకొని విచారించగా నిజం బయటపె ట్టారు. దీంతో పోలీసులు వారినుండి గంజాయితో పాటు వారిని, వారికి సహకరించిన వారిని అదుపులోకి తీసుకొని వారిపై కేసు నమోదు చేసి మీడియా ముందు ప్రవేశపెట్టారు. ఈ విలేకరుల సమావేశంలో పోలీసు ఉన్నతాధికారులు, ఇన్ స్పెక్టరు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

**యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి**

**కమిషనర్ డి.ఎస్ చౌహాన్**

యువత చదువుకునే వయస్సులో చెడు దారు ల్లో పయణిస్తూ వారి జీవితాలను చీకట్లోకి నెట్టి వేసుకుంటున్నారు. సులభంగా డబ్బు సంపాదిం చాలనే ఆశతో చెడు దారుల్లో పయణిస్తున్నారు. తల్లిదండ్రులు వారితో కఠినంగా ఉండాలన్నారు. ప్రజలు ప్రకటనలను నమ్మి మోసపోవద్దన్నారు.

# 6న బిజెపి రాష్ట్ర కార్యాలయం ముట్టడి

**హైదరాబాద్, ఆగస్టు 4,ప్రభాతవార్త:** బిజెపి నాయకులు సోయం బాబు రావు లంబాడీలను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని ఆయనపై చర్యలు తీసుకోవాలని లంబాడీ ఐక్యవేదిక జేఏసీ నాయకులు గణేష్‌నాయక్, వెంకట్ బంజారాలు డిమాండ్ చేశారు. శుక్రవారం సోమాజి గూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈనెల 6న నిర్వ హించిన బిజెపి కార్యాలయం ముట్టడి పోస్టర్‌ను వివిధ గిరిజన సంఘాల నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సోయంబాబురావు లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని ,మణిపూర్‌లో ఏవిధమైనటువంటి ఘటనలు జరిగాయో అలాంటి ఘటనలే లంబాడీల విషయంలో పునరావృతం అవుతాయని వ్యాఖ్యానించడం దాన్ని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి స్పందిస్తూ అది ఆయన వ్యక్తిగతం అనడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రాజకీయంగా లబ్ధి పొందేందుకే బిజెపి రాష్ట్ర నాయకత్వం ఇటువంటి వ్యాఖ్యలు చేస్తున్న బాబురావుపై ఎలాంటి చర్యలు చేపట్టడంలేదని విమర్శించారు. ప్రధానిమోదీ, అమిత్‌షా,కిషన్‌రెడ్డిలకు లంబాడీలపై అభిమానం ఉంటే బాబురావుపై చర్యలు తీసుకుని అతని పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయాలని కోరారు. లేకుంటే 6న బిజెపి రాష్ట్ర కార్యాలయాన్ని ముట్టడించి తీరుతామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో లంబాడీ పొలిటికల్ జేఏసీ మల్లేష్‌నాయక్, ఎస్టీ యూనియన్ దివదాస్‌నాయక్, బంజారా జనసంఘం అధ్యక్షులు శీను నాయక్, గిరిజన జన సమితి వినోద్‌నాయక్, డాన్‌శీను, సరోజా బాయి, భరత్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## వరకట్నం వేధింపులు భరించలేక మహిళ ఆత్మహత్య

**ఉప్పల్, జూలై 4 ప్రభాతవార్త :** అదనపు కట్నం కోసం భర్త వేధింపులు భరించలేక ఒక మహిళ ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఉప్పల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు కథనం ప్రకారం.. ఏపి లోని ప్రకాశం జిల్లా చీమకుర్తి గ్రామానికి చెందిన రామమూర్తి కుమార్తె సంధ్యారాణికి అదే ప్రాంతానికి చెందిన అనుముల ప్రవీణ్‌కుమార్‌తో సంవ త్సరం క్రితం వివాహం జరిగింది. ప్రవీణ్‌కుమార్ సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా పని చేస్తూ ఉప్పల్ స్వరూప్‌నగర్‌లో నివాసం ఉంటున్నాడు. పెళ్లి సమయంలో 3 లక్షల 10 వేల నగదు, పది తులాల బంగారం ఆభరణాలు కట్నంగా ఇచ్చినట్లు తెలిపారు. అయితే కొద్ది రోజులుగా అదనంగా కట్నం తీసుకుని రావాలని భర్త వేధింపులకు పాల్పడుతుండంతో ఈనెల 2వ తేదీన ఇంట్లో రాత్రి 7.30 గంటల సమయంలో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. అదనపు కట్నం కోసం కోసం వేధించడం వల్లే ఆత్మహత్య చేసుకున్నట్లు మృతురాలి తల్లి విజయలక్ష్మి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఉరేసుకుని యువకుడు ఆత్మహత్య

**మలక్‌పేట, ఆగస్టు 4 ప్రభాతవార్త :** ప్రేమ విఫలమవడంతో ఓ యువ కుడు ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మలక్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ జి.శ్రీనివాస్ కథనం ప్రకారం ఎన్.నరేష్‌కుమార్(29) ప్రైవేట్ ఉద్యోగం చేస్తూ మూసారాంబాగ్‌లో నివసిస్తు న్నాడు. ప్రేమ విఫలం కావడంతో శుక్రవారం మధ్యాహ్నం సమయంలో తన నివాసంలో నరేష్‌కుమార్ ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. కాగా అతని సోదరుడు సురేష్ ఇంటి లోపలికి వెళ్లి చూడగా నరేష్‌కుమార్ ఫ్యాన్‌కు ఉరి వేసుకుని కనిపించడంతో చికిత్స నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించగా వైద్యులు అతడిని పరిశీలించి మృతి చెందాడని ప్రకటించారు. దీంతో సోదరుడు సురేష్ మలక్‌పేట పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రేమతో పేరుతో యువతిని మోసం చేసిన యువకుడు

**సంజీవరెడ్డి నగర్, ఆగస్టు 4, ప్రభాతవార్త :** పాఠశాలలో తనకంటే జూని యర్ అయిన బాలిక(16)ను ప్రేమపేరిట వెంటపడి, శివారు ప్రాంతాలకు తీసుకెళ్లి అత్యాచారం చేసిన బాలుడి(18)పై ఎస్సా ర్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఇన్‌స్పెక్టర్ రాంప్రసాద్‌రావు కథనం ప్రకారం అమీర్‌పేట ప్రాంతానికి చెందిన బాలిక 10వ తరగతి చదువుతోంది. అదే పాఠశాలలో బాలికకు సీనియర్ అయిన బాలుడు కొంతకాలంగా ప్రేమపేరిట వెంటపడు తున్నాడు. ఇటీవల నగర శివారు ప్రాంతాలకు బాలికను తీసుకెళ్లి అత్యాచారం చేశాడు. కాగా రెండు మూడు రోజులుగా బాలిక కడుపునొప్పితో బాధపడు తుండగా కుటుంబ సభ్యులు నిలోఫర్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. పరీక్షించిన వైద్యులు బాలిక గర్భం దాల్చినట్లు చెప్పడంతో కుటుంబ సభ్యులు పోలీసు లకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్స్‌పెక్టర్ రాంప్రసాద్‌రావు తెలిపారు.

# శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా పనిచేస్తా

**-చట్టాన్ని చేతుల్లోకి తీసుకునేవారి పట్ల కఠినవైఖరి.. గాంధీనగర్ సబ్ డివిజన్ ఏసీపీగా బాధ్యతలను స్వీకరించిన కందుల రవికుమార్**



గాంధీనగర్ ఏసీపీ రవికుమార్

**చిక్కడపల్లి, ఆగస్టు 4 ప్రభాతవార్త:** శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా పనిచేస్తా నని గాంధీనగర్ సబ్ డివిజన్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీసు(ఏసీపీ)గా నూతనంగా పదవీ బాధ్యత లను స్వీకరించిన కందుల రవికుమార్ అన్నారు. ఇటీవల నూతనంగా గాంధీనగర్ పోలీసు సబ్ డివిజన్ ఏర్పడిన విషయం తెలిసిందే. డివిజన్‌కు మొదటి ఏసీపీగా రవికుమార్ నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసిన విషయం తెలి సిందే. 1998 బ్యాచ్‌కు చెందిన రవికుమార్ ఎస్ఐ గా చార్మినార్, గోపాలపురం, ఎస్ఆర్.నగర్, బోయిన్‌పల్లి, డిఐగా మహంకాళి సమర్థవంతంగా బాధ్యతలను నిర్వహించారు. అనంతరం 2018 లో ఇన్‌స్పెక్టర్‌గా పదోన్నతిపొంది అబిడ్స్, స్పెషల్ బ్రాంచ్, లాలాగూడ, బోయిన్‌పల్లిలో పనిచేసిన అనంతరం ఏసీపీగా పదోన్నతిపై గాంధీనగర్ సబ్ డివిజన్‌కు నియమితులయ్యారు. ఈ సందర్భంగా శుక్రవారం గాంధీనగర్ ఏసీపీ కార్యాలయంలో 'ప్రభాతవార్త'తో మాట్లాడారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కా రానికి కృషి చేస్తానన్నారు. బాధితులకు ఎలాంటి సమస్య ఉన్నా సత్వరమే పరిష్కరించడానికి శాయ శక్తులా ప్రయత్నిస్తానన్నారు. ఎటువంటి సమస్య లున్నా వాటి పరిష్కారం కకోసం నేరుగా కలువ వచ్చని, ఫ్రెండ్లీ పోలీసింగ్ వాతావరణాన్ని గాంధీ నగర్ పోలీసుసబ్ డివిజన్ పరిధిలోని దోమల గూడ, గాంధీనగర్, లేక్ పోలీసుస్టేషన్ల పరిధిలో మరింత ధృడం చేస్తానన్నారు. డివిజన్‌లో నేరాల అదుపునకు మూడు పోలీసుస్టేషన్ల పరిధిలో నిఘాను మరింత పెంచడంతో పాటు ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూస్తానన్నారు. అసాం ఘిక శక్తులపైన పోలీసులు ఉక్కుపాదం మోపుతా నన్నారు. ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ వారి సహకారంతో శాంతిభద్రతల పరిరక్షణలో మరింత వేగవంతంగా కృషిచేస్తానని అన్నారు. ఈ రకంగా ప్రజలందరి సహకారంతో శాంతిభద్రతల పరిరక్షణలో మరింత మెరుగ్గా పనిచేస్తానన్నారు.



విద్యార్థులకు నులి నివారణ మందులపై వివరిస్తున్న రాకేష్‌జైస్వాల్

## విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ

**బేగంబజార్, ఆగస్టు 4 ప్రభాతవార్త:** జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకుని గాంధీభవన్ సమీపంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నులిపురుగుల నివారణమందులను జాంబాగ్ డివిజన్ బిజెపికార్పొరేటర్ రాకేష్‌జైస్వాల్ పంపిణీచేశారు. అల్బెండజోల్ మాత్రలను అందచేశారు. ఈ కార్యక్రమంలో హిందీనగర్ యుపిహెచ్‌సి ఉమ్రాసమీన్, ఉపాధ్యాయులు, బిజెపి నాయకులు నరహరి, రామకృష్ణ కట్టప్ప, రఘు కాంబ్లే, జనార్దన్, రాజుయాదవ్, రేణుక తదితరులు పాల్గొన్నారు.

## సాయిబాబా హట్స్‌లో మౌలిక సదుపాయాలు మెరుగుపర్చాలి



మౌలిక సదుపాయాలు మెరుగుపర్చాలని సిఈఓకు వినతిపత్రం అందజేస్తున్న బిఆర్ఎస్ నేత శ్రీగణేష్

కంటోన్మెంట్, ఆగస్టు 4 ప్రభాతవార్త: కంటోన్మెంట్ 7వ వార్డులోని సాయిబాబా హట్స్‌లో తాగునీరు, డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాలు మెరుగుపర్చాలని కోరుతూ బిఆర్ఎస్ నేత ఎన్.శ్రీగణేష్ శుక్రవారం బోర్డు సిఈఓ మధుకర్‌నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీగణేష్ మాట్లాడుతూ సాయిబాబా హట్స్‌లో సంవత్సరాల తరబడి నివాసం ఉంటున్న నిరుపేదలకు కనీసం టాయిలెట్స్ కూడా ఏర్పాటు చేయకపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. తన విజ్ఞప్తి మేరకు సిఈఓ సానుకూలంగా స్పందించి సాయిబాబా హట్స్‌లో త్వరలో స్త్రీ,పురుషులకు బయోటాయిలెట్స్‌ను వేర్వేరుగా ఏర్పాటు చేస్తామి హామీ ఇచ్చానట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు గోవింద్, సాయి, విక్కీ తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ మరమ్మతులకు చర్యలు : లాస్య నందిత



డ్రైనేజీ మురుగునీరును పరిశీలిస్తున్న లాస్యనందిత, డిజిఎం క్రిష్ణ

**అడ్డగుట్ట, ఆగస్టు 4 ప్రభాతవార్త:** జిహెచ్‌ఎంసి కంటోన్మెంట్ బోర్డు సరిహద్దుల్లోని ప్రధానరోడ్డులో డ్రైనేజీ మురుగునీరు ఏరులై పారుతున్న శాశ్వత మరమ్మతు చేపట్టేందుకు చర్యలు చేపట్టాలని కంటోన్మెంట్ దివంగత ఎమ్మెల్యే సాయన్న కూతురు, మాజీ కార్పొరేటర్ లాస్యనందిత జలమండలి అధికారులకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం వెస్ట్‌మారేడ్‌పల్లి ప్రధాన మార్గంలో ఏరులై పారుతున్న మురుగునీటి ప్రవాహాన్ని జలమండలి అధికారులతో కలిసి పర్యవేక్షించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా డ్రైనేజీ పైప్‌లైన్ నిర్మాణం పనులకు శాశ్వత మరమ్మతులు చేపట్టాలని అధికారుల దృష్టికి తెచ్చారు. కార్యక్రమంలో జలమండలి డిజిఎం.క్రిష్ణ, ఏఈ హకీం, బోయిన్‌పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ టీ.ఎన్.శ్రీనివాస్, మారెక్కెట్ డైరెక్టర్లు బత్తుల నారాయణ, భాస్కర్‌ముదిరాజ్, మాజీ కో-అప్షన్‌సభ్యుడు నర్సింహముదిరాజ్, బిఆర్ఎస్ నేతలు నివేదిత, పనస సంతోష్, తేజ్‌పాల్, సదానంద్ గౌడ్, సి.సంతోష్ యాదవ్, వాజీద్, నిత్యానంద్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా : ఎమ్మెల్యే



ఎమ్మెల్యేకు వినితి పత్రం అందజేస్తున్న జర్నలిస్టులు

**పేట్‌బషీరాబాద్, ఆగస్టు 4 ప్రభాతవార్త :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని జర్నలిస్టులు శుక్రవారం ఎమ్మెల్యే వివేకానంద్‌ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందజేయాలని వినతి పత్రం ద్వారా కోరారు. స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి ముఖ్యమంత్రి కెసిఆర్ కట్టుబడి ఉన్నారన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో జర్నలిస్టుల పాత్ర గుర్తించి ఇండ్ల స్థలాలను అందించడం జరిగిందని, ఇప్పుడు జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలలో ప్రస్తావించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామినిచ్చారు. కార్యక్రమంలో టియుడబ్ల్యూజే(ఐజేయు) జిల్లా అధ్యక్షులు బాలరాజ్, కుత్బుల్లాపూర్ ప్రెసిడెంట్ కె.శ్రీనివాస్, కార్యదర్శి సాయిబాబా, శేషారెడ్డి, జిల్లా నాయకులు దయాకర్‌రెడ్డి, వెంకటర్, రామస్వామి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ వ్యక్తి భక్తి మార్గంలో నడవాలి : పండిత్ విశేష్‌శర్మ



కార్యక్రమంలో పాల్గొన్న పండిత్ విశేష్ శర్మ

**చార్మినార్, ఆగస్టు 4 ప్రభాతవార్త:** సమాజంలోని ప్రతీవ్యక్తి భక్తి మార్గంలో నడవాలని శ్రీఅఖండ్ తాల్ సప్తాహ్ నిర్వాహకులు పండిత్ విశేష్ శర్మ అన్నారు. అధిక మాసం సందర్భంగా ఘాన్సీ బజార్‌లో నిర్వహిస్తున్న శ్రీఅఖండ్‌తాల్ సప్తాహ్ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన శ్రీకృష్ణ భగవానునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భక్తి మార్గానికి మించినది మరొకటి లేదన్నారు. రామ్ స్వరూప్ అగర్వాల్, సునీల్ అగర్వాల్,శేష్ గోయల్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నిర్వహించిన శ్రీమద్ భాగతం భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది.

### రైల్వేస్టేషన్ ఆధునీకరణ కోసం నిధులు కేటాయించటం పట్ల హర్షం

**చార్మినార్, ఆగస్టు 4 ప్రభాతవార్త:** హైదరాబాద్ పాతబస్తీలోని ప్రజలకు అందుబాటులో విధంగా ఉప్పుగూడ రైల్వేస్టేషన్ ఆధునీకరణ కోసం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ రూ. 26.8 కోట్లు మంజూరు చేసినందుకు భాగ్యనగర్ జిల్లా బిజెవైం అధ్యక్షులు శివ చంద్రగిరి హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాతబస్తీ అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.ఉప్పుగూడ రైల్వే స్టేషన్ ఆధునీకరణ కోసం 26.8 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసినందుకు శివ చంద్రగిరి కేంద్ర ప్రభు త్వానికి ధన్యవాదాలు తెలియజేశారు.

# సిఎం కెసిఆర్‌పై అనుచిత వాఖ్యలు చేస్తే సహించేదేది లేదు

### తెలంగాణ రాష్ట్ర మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మన్నె క్రిషాంక్



మాట్లాడుతున్న మన్నె క్రిషాంక్

**కంటోన్మెంట్, ఆగస్టు 4 ప్రభాతవార్త:** సిఎం కెసిఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేదిలేదని తెలంగాణ రాష్ట్ర మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మన్నె క్రిషాంక్ హెచ్చరించారు. కంటోన్మెంట్‌బోర్డు నామినేటెడ్ సభ్యుడు రామకృష్ణ సిఎం కెసిఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నాడన్నారు. శుక్రవారం పికెట్‌లో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న కంటోన్మెంట్ బోర్డు ప్రాంతాన్ని జిహెచ్‌ఎంసీలో విలీనం చేయాలని ప్రజలు కోరుకుంటే పదవీ వ్యామోహం, డబ్బులు దండుకునేందుకు బోర్డు సభ్యుడైన ఏకైక వ్యక్తి వ్యతిరేకిస్తున్నాడన్నారు. కంటోన్మెంట్ బోర్డు ఎన్నికలు నిర్వహించకుండా నామినేటెడ్ పదవిని అడ్డం పెట్టుకొని బోర్డు కార్యాలయంలో బిజెపి సమావేశాలు నిర్వహించడంతోపాటు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నాడని విమర్శించారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణంపై, ప్లాట్ల కేటాయింపులపై లేనిపోని ఆరోపణలు చేస్తే తగిన గుణపాఠం చెబుతామనిహెచ్చరించారు. ప్రధానమంత్రి నరేంద్రమోడి ఆవాజ్ యోజన పథకం కింద దేశ వ్యాప్తంగా ఇళ్లు నిర్మిస్తామని ప్రకటనలు చేయడం తప్పా ఆచరించడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా ఇండ్లు ఇచ్చామని ప్రచారం చేసుకుంటున్న ఫొటో వాడుతున్న బాధితురాలికే ఇల్లు లేక అద్దె ఇంట్లో ఉంటున్నామని ప్రత్యేక్షంగా మీడియా దృష్టికి తెచ్చిందన్నారు. జిహెచ్‌ఎంసిలో ఇస్తున్న మాదిరిగానే కంటోన్మెంట్‌లో సిఎం కెసిఆర్ ఉచిత మంచినీరు సరఫరా చేస్తుంటే తమ పోరాట ఫలితంగానే నీళ్లు వచ్చాయని ప్రకటనలు చేయడం సిగ్గుచేటన్నారు. ప్రజలను రెచ్చగొట్టే విధంగా వాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదన్నారు.

స్థానిక బోర్డు సభ్యుడు మహేంద్ర హిల్స్‌లో పార్కులను కబ్జా చేశాడని ఆరోపించారు. తిరుమలగిరి చెరువు లేక్ అభివృద్ధికి 2.90 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా నిధులు మంజూరైనట్లు జీవో తాను తెస్తే అవి కేంద్ర ప్రభుత్వమే ఇచ్చిందని ప్రకటనలు చేసుకుంటున్నాడన్నారు. బిజెపి రాష్ట్ర మాజీ అధ్యక్షుడు,ఎంపీ బండి సంజయ్ కంటోన్మెంట్ బోర్డుకు కేంద్రం నుంచి రావాల్సిన రూ. 700 కోట్లుతెస్తానని వాగ్దానంచేసి నెలల గడుస్తున్నా ఒక్క పైసా తీసుకు రాలేదన్నారు. బోర్డు సభ్యుడు రామక్రిష్ణ ప్రొద్బలంతో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు.



భరతనాట్య నృత్యవిభావరిలో ఒక దృశ్యం

## అలరించిన చిన్నారుల నృత్యవిభావరి

### తెలంగాణ పర్యాటకాభివృద్ధి కార్పొరేషన్ పూర్వ అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాసగుప్త

**రవీంద్రభారతి, ఆగస్టు 4 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రమేర్పడిన తర్వాత మన భారతీయ, తెలంగాణ కళలకు, సంస్కృతి, సంప్రదాయాలకు కొదవలేకుండా పెద్దపీటవేస్తూ వైభవాన్ని కాపాడుతూ విశ్వవ్యాప్తం చేస్తున్న ముఖ్యమంత్రి కెసిఆర్ అభినందనీయలన్న తెలంగాణ పర్యాటకాభివృద్ధి కార్పొరేషన్ పూర్వ అధ్యక్షుడు, ఐవిఎఫ్ తెలంగాణ అధ్యక్షుడు, జాతీయ కార్యదర్శి ఉప్పల శ్రీనివాసగుప్త శిష్యులను గురువులుగా తయారుచేస్తున్న నిర్మలా ప్రభాకర్ అభినందనీయురాలన్నారు. ప్రముఖ సాంస్కృతిక సంస్థ కనకదుర్గ నృత్యవిభావరి ఆధ్వర్యంలో రవీంద్రభారతి ప్రధాన మందిరంలో సంస్థ 41వ వార్షికోత్సవ వేడుకలను పురస్కరించుకొని చిన్నారి కళాకారులచే వివిధ అంశాలతో భరతనాట్య నృత్యవిభావరి హాజరైన అశేష ప్రేక్షకులను, శాస్త్రీయనృత్య ప్రేమికులను అలరించి మంత్రముగ్ధులను చేసింది. సంస్థ అధ్యక్షురాలు నిర్మలాప్రభాకర్ నేతృత్వంలో కథక్ కళాక్షేత్ర డైరెక్టర్ పండిట్ అంజిబాబు సభాధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ పర్యాటకాభివృద్ధి కార్పొరేషన్ పూర్వ అధ్యక్షుడు, ఐవిఎఫ్ తెలంగాణ అధ్యక్షుడు, జాతీయ కార్యదర్శి ఉప్పల శ్రీనివాసగుప్త, విశిష్ట అతిథులుగా డా. వనజ ఉదయ్, డా. మహ్మద్‌రఫీ, డా. కుసుమ భోగరాజు, రెహనాఖాన్, గుడిబండి వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొనగా నిర్మలా ప్రభాకర్ సభకు స్వాగతం పలికిన అనంతరం భరతనాట్య ప్రదర్శనలిచ్చిన చిన్నారి కళాకారులను జ్ఞాపిక, ప్రశంసాపత్రాలతో సత్కరించి అభినందించి శుభాశీస్సులందించారు. చివరిగా చిన్నారి కళాకారులు నిర్మలాప్రభాకర్‌కు ఘనంగా గురుసత్కారం గావించారు.

## శ్మశానవాటిక, కమ్యూనిటీహాల్‌కు స్థలం కేటాయించాలి

**నిజాంపేట, ఆగస్టు 4 ప్రభాతవార్త :** నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని యునైటెడ్ చర్చిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం సభ్యులు బిఆర్ఎస్ క్రిస్టియన్ మైనార్టీ అధ్యక్షులు రవికుమార్‌తో కలిసి డిప్యూటీ మేయర్ ధన్‌రాజ్‌యాదవ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు క్రిస్టియన్‌మైనార్టీ వారి కోసం శ్మశానవాటిక, కమ్యూనిటీ హాల్ కోసం స్థలం కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయనను వినతి పత్రం ద్వారా కోరారు. స్పందించిన డిప్యూటీ మేయర్ ముందుగా నూతన కార్యవర్గం సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. స్థలం కేటాయింపుకు తనవంతు సహకారం అందిస్తానన్నారు. కార్యక్రమంలో జాషువా, రవికాంత్, జిఎస్.కుమార్, దయానిధి, జెర్మియ, శ్రీనివాస్, ప్రదీప్‌శ్యామ్, సిల్వర్టర్స్, ఐజాక్, పరిశుద్ధ రాజు, సురేందర్, కిరణ్, షలోమ్‌రాజు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రమశిక్షణ అలవర్చుకోవాలి : రామ్మోహన్‌రావు

**జీడిమెట్ల, ఆగస్టు 4 ప్రభాతవార్త :** సుభాష్‌నగర్ డివిజన్ అపురూప కాలనీలోని టివిఆర్ మోడల్ హైస్కూల్లో శుక్రవారం విద్యార్థుల క్రమశిక్షణ మండలి ఏర్పాటు చేశారు. స్కూల్ మేనేజింగ్ డైరెక్టర్ వంశీకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమానికి చైల్డ్‌వెల్ఫేర్ కమిటి, లైఫ్ బిహేవియర్ కోచ్ బిఎస్.రామ్మోహన్ రావు ముఖ్య అతిథులుగా విచ్చేసి విద్యార్థులకు కెప్టెన్సీ బ్యాడ్జీలను అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థి దశ నుండే నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ, దృఢసంకల్పం వంటివి అలవడుతాయన్నారు. నిర్భయంగా నిజాయితీతో అంకితభావంతో ఎదగడానికి దోహాపడుతాయని, వికాసవంతమైన విద్యార్థి జీవితానికి పునాదులు వేస్తాయని పేర్కొన్నారు.కార్యక్రమంలో గిరి, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## చారిత్రక నేపథ్యంలో భాగమతి నాటకం

**చిక్కడపల్లి, ఆగస్టు 4 ప్రభాతవార్త:** ప్రొఫెసర్ ప్రదీప్‌కుమార్ ఫిల్మ్, టీవీ పెరఫ్యార్మింగ్ ఆర్ట్స్, భక్తి సాహిత్య సాంస్కృతికే కేంద్రం, ఉస్మానియా విశ్వవిద్యాలయం సహకారంతో గురువారం రాత్రి చిక్కడపల్లి శ్రీత్యాగరాయ గాన సభలో నిర్వహించిన 'భాగమతి' చారిత్రాత్మక తెలుగు నాటకాన్ని ప్రొఫెసర్ ప్రదీప్‌కుమార్ ఆధ్వర్యంలో ప్రదర్శించి అందరి నుంచి ప్రశంసలు అందుకున్నారు. భాగమతిని నాటకంగా ప్రొఫెసర్ ప్రదీప్‌కుమార్ తన దర్శకత్వంలో కులీకుతుబ్‌షాగా ఎంతో గొప్పగా ప్రదర్శించారు. వయస్సు మళ్లిన పాత్రతో పాటు పాతికేళ్ళ ఇబ్రహీంగాను, 80ఏళ్ళపైబడిన వయస్సులోనూ నటించి నటనపట్ల ఆయనకున్న తపన చాటుకున్నారు.భాగమతిగా 60లోపడిన డాక్టర్ వందన నటించి పాటలతో ఆకట్టుకున్నారు. కందుకూరు రుద్రకవిగా డాక్టర్ వెంకటాచారి, జాగిర్దార్ పాత్రలో జంగయ్యగౌడ్, కోశాధికారిగా ప్రభాకర్, పేష్‌కార్‌గా దైవాదీనం, మంత్రిగా వెంకటకృష్ణ పాత్రోచితనటనతో నాటకాన్ని రక్తికట్టించారు.



సీతాఫల్‌మండి చౌరస్తాలో టపాసులు కాల్చుతున్న కాంగ్రెస్ నేతలు

## సీతాఫల్‌మండిలో కాంగ్రెస్ నేతల సంబరాలు

**సికింద్రాబాద్, ఆగస్టు 4 ప్రభాతవార్త :** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి పరువు నష్టం కేసులో సుప్రింకోర్టులో స్టే ఇచ్చిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నేతలు సీతాఫల్‌మండి చౌరస్తాలో సంబరాలు జరుపుకున్నారు. కాంగ్రెస్ నాయకుడు నోముల ప్రకాశరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ నేతలు టపాసులు కాల్చారు. 2019లో జరిగిన ఎన్నికల ప్రచారంలో మోదీ ఇంటిపేరుతో అనుచిత వ్యాఖ్యలు చేశారన్న ఆరోపణలతో గుజరాత్ రాష్ట్రంలోని సూరత్ కోర్టు మార్చి 23న వేసిన శిక్షపై సుప్రింకోర్టు స్టే ఇచ్చింది. దీంతో కాంగ్రెస్ నాయ కులు, కార్యాకర్తలు సీతాఫల్‌మండి చౌరాస్తాలో స్వీట్లు పంచుకున్నారు. ఈ కార్యాక్రమంలో అభిషేక్, జగ్గు, శ్రీనివాస్, విద్యాసాగర్, సురేష్‌లాల్, పాపాలాల్, కరీం, వాయిద్, చక్రధర్, బబ్లు,ఎంఆర్ శ్రీనివాస్, శంకర్, దాము, రవి పాల్గొన్నారు.

## అధ్యాపకులకు బోధనాపద్దతులపై మెళకువలు అవసరం

### -మాజీ మంత్రి, బిఆర్.అంబేద్కర్ విద్యాసంస్థల కార్యదర్శి జి.వినోద్

**చిక్కడపల్లి, ఆగస్టు 4 ప్రభాతవార్త:** అధ్యాపకులకు బోధనాపద్దతులపై నిర్వహించే కార్యక్రమాలను నిర్వహించడం ఎంతో మేలు జరుగుతుందని మాజీ మంత్రి, డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విద్యాసంస్థల కార్యదర్శి జి.వినోద్ అన్నారు. బాగ్‌లింగంపల్లి డాక్టర్ బిఆర్.అంబేద్కర్ డిగ్రీ కళాశాలలో పీజీ అధ్యాపకులకు రెండు రోజుల పాటు కెరీర్ ప్రొగ్రెసివ్ వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన వినోద్,కార్యక్రమాన్ని జ్యోతిని వెలిగించి ప్రారంభించి ప్రసంగించారు. అధ్యాపకులకు ఈ విధమైన సదస్సులను నిర్వహణ వల్ల మేధోమథనంతో పాటు జ్ఞానం పెరుగుతుందన్నారు. సృజనాత్మకతతో పాటు వికాసాన్ని అధ్యాపకులు సౌశీల్యవంతులవుతారన్నారు. రమణమూర్తి బోధన విధానాన్ని అధ్యాపకులు ఎలా అందిపుచుకోవాలో వివరించారు. కళాశాల జాయింట్ సెక్రటరీ రమణ మాట్లాడుతూ బాధ్యతాయుతమైన సామర్థ్యం పెంపుకు ఇలాంటి సదస్సులు దోహదపడుతుందన్నారు. రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం.సులోచన మాట్లాడుతూ అధ్యాపక వృత్తిలో ఉన్న ప్రతి ఒక్కరు నిత్య విద్యార్థుల మాదిరిగానే కొత్తకొత్త ఆలోచనలతో విద్యార్థులకు విద్యనందించాలన్నారు. రెండవ సెషన్‌లో డాక్టర్ ఎ.పాట్రిక్ క్లాస్‌రూమ్ మేనేజ్ మెంట్ డైనమిక్స్ ఆఫ్ క్లాస్‌రూమ్ గురించి వివరించారు. డాక్టర్ టటి.వనశ్రీ రీసర్చ్ ఆర్టికల్స్ పేపర్స్ గురించి వివరాణాత్మక సందేశాలను అధ్యాపకులకు వివరించారు. డాక్టర్ బి.బ్రహ్మానందచారి ఎఫెక్టివ్ క్లాస్‌రూమ్ టీచింగ్ గురించి సులువుగా ఆంగ్లంలో మాట్లాడే సమయంలో సరళమైన మెళకువలను వివరించారు. కళాశాల అడ్మిన్ డైరెక్టర్ డాక్టర్ రత్న, ప్రిన్సిపాల్ ఎం.భవానీ, వివిఎన్‌సిసి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వి.రమణమూర్తి పాల్గొని ప్రసంగించారు.

### సింగపూర్ తెలుగువారి 'సాంస్కృతిక కళాసారథి' సభకు వంశీ రామరాజు

**చిక్కడపల్లి, ఆగస్టు 4 ప్రభాతవార్త:** సింగపూర్‌లో నివాసముంటున్న తెలుగువారి సాంస్కృతిక సంస్థ 'సాంస్కృతిక కళాసారధి' తృతీయ వార్షికోత్సవ మహాసభలకు వంశీ సంస్థల అధినేత, కళాబ్రహ్మ డాక్టర్ వంశీ రామరాజు బయలుదేరి వెళ్లారు. ప్రత్యేక అతిథిగా డాక్టర్ వంశీ రామరాజును ఆహ్వానించడం జరిగిందని సంస్థ ప్రతినిధులు రత్నకుమార్, రాధిక మంగినపూడి తెలిపారు. శనివారం జరిగే ఈ వేడుకల్లో ముఖ్యఅతిథిగా ఇండియా ఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్ రామ్ మాధవ్, కవి జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు, సింగపూర్ తెలుగు సమాజం పూర్వ అధ్యక్షుడు వి.సత్యమూర్తి తదితరులు పాల్గొంటారు.

### మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు

## సిఎం కెసిఆర్ కృషి ప్రశంసనీయం : ఎమ్మెల్యే

**చిక్కడపల్లి, ఆగస్టు 4 ప్రభాతవార్త:** మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు రాష్ట్రప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. గురువారం తెలంగాణ గంగ తెపోత్సవ్ కమిటీ ఆధ్వర్యంలో 20న నిర్వహించతలపెట్టిన 'గంగ తపోత్సవం', 'బోనాలు పండుగ' సంబంధించిన పోస్టర్‌లు, బ్యానర్లను సంఘం సహాయకార్యదర్శి గుండు జగదీశ్‌బాబు, బిఆర్ఎస్ యువనేత ముఠాజైసింహాతో కలిసి ఆవిష్కరించి ప్రసంగించారు. మత్స్యవృత్తిపై ఆధారపడి జీవిస్తున్న బెస్తల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఇందులోభాగంగానే 9 సంవత్సరాలుగా ప్రభుత్వం ఉచితంగా చేపపిల్లల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టం జరిగిందన్నారు. చేపల వృత్తిని పెంచడం, ప్రొసెసింగ్, మార్కెటింగ్‌కు అవసరమైన మౌళిక సదుపాయాలను కల్పిస్తూ నీలివిప్లవాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. కార్యక్రమంలో గంగతెప్సోవం కమిటీ అధ్యక్షుడు మహేందర్, నాయకులు బి.రాజు, బాబురావు,సురేశ్, అనీష్, కొండల్, నర్సింగ్‌ప్రసాద్, రామ్‌చందర్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# డబుల్‌బెడ్‌రూం ఇళ్ల మధ్యలో డంపింగ్‌యార్డు

### బిజెపి ఎన్‌ఎంసి అధ్యక్షులు ఆకుల సతీష్



మాట్లాడుతున్న ఆకుల సతీష్

**నిజాంపేట, ఆగస్టు 4 ప్రభాతవార్త :** నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధి డబుల్‌బెడ్‌రూం ఇళ్ల మధ్యలో ఉన్న డంపింగ్‌యార్డు సమస్యని పరిష్కరించాలని కోరుతూ డంపింగ్‌యార్డు వద్ద పార్టీశ్రేణులతో కలిసి ఎన్‌ఎంసి భాజపా అధ్యక్షులు ఆకుల సతీష్ నిరసన కార్యక్రమం చేపట్టాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు సంవత్సరాలుగా ఇక్కడి డంపింగ్‌యార్డు నుండి జవహర్‌నగర్ డంపింగ్‌యార్డుకు తరలించడానికి కోట్లాది రూపాయలు ఖర్చు చేసి కమీషన్ల కోసమే పనిచేస్తున్నారే కాని డంపింగ్‌యార్డు సమస్యను పరిష్కరించాడానికి బిఆర్ఎస్ నాయకులు, అధికారులు ఎలాంటి ప్రయత్నాలు చేయకపోవడంపై పలుమార్లు కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన ఫలితం లేదన్నారు. దీంతో నిరసన కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు.కార్పరేషన్ నుండి ప్రతిరోజు 160 టన్నుల చెత్త సేకరించి డబుల్‌బెడ్ రూమ్స్ వద్ద డంప్ చేసి మళ్లీ అక్కడి నుండి జవహర్‌నగర్ తరలించడానికి శివశక్తిఎంటర్‌ప్రైజెస్, జిహెచ్‌ఎంసికి సంవత్సరానికి రెండు కోట్లన్ల ఖర్చు చేస్తుందన్నారు. మూడూ సంవత్సరాలుగా చెత్తను డంప్ చేయడానికి రూ,8కోట్లు ఖర్చు చేసే బదులుగా కార్పొరేషన్‌లో 200టన్నుల సామర్థ్యం గల శాస్త్రీయమైన డంపింగ్‌యార్డు ప్రాసెసింగ్ యూనిట్‌ని ఎందుకు ఏర్పాటు చేయడం లేదని ప్రశ్నించారు. మున్సిపల్‌శాఖ మంత్రి కెటిఆర్ ఆగస్టు 15 నుండి డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు అర్హులకు కేటాయిస్తామని చెప్తున్నారు. డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్ల మధ్యలో ఉంటే ప్రజలు ఏలా జీవనం కొనసాగిస్తారనే సోయిలేకుండా పాలకులు ప్రవర్తించడం సిగ్గుచేటు అన్నారు. ఇప్పటికే డంపింగ్‌యార్డును తరలించి ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేయాలని లేనిపక్షంలో ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ మహిళా మోర్చా అమలేశ్వరి, ఎస్సీ మోర్చా అధ్యక్షులు రాము, బిజెవైఎం అధ్యక్షులు సాయిరెడ్డి, ఉపాధ్యక్షులు నరసింహారెడ్డి, నాయకులు సతీష్, స్వామి, పావని రెడ్డి, లడ్డుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ములుగులో వరద బాధితులకు 'బాస్' చేయూత

**అఫ్జల్‌గంజ్, ఆగస్టు 4 ప్రభాతవార్త:** ములుగు వరద బాధితులకు భాగ్యనగర్ అయ్యప్ప సేవా సమితి(బాస్), హెల్ప్‌ఏ నీడి సంస్థలు అండగా నిలిచాయి. ములుగు వరదబాధితులను 15 రోజులకు సరిపడా నిత్యావసర సరుకులు, వంటపాత్రలు, విద్యార్థులకు నోట్ పుస్తకాలను అందజేసినట్లు బాస్ అధ్యక్షులు క్యాతం రాధాకృష్ణ, కోశాధికారి విజయ్‌బాస్కర్, కోశాధికారి మేడిశెట్టి రాకేష్ తెలిపారు. ఉస్మాన్‌గంజ్‌లోని బాస్ కార్యాలయం నుంచి ములుగుకు ప్రత్యేక లారీలో సుమారు 200 కుటుంబాలకు సరిపడే నిత్యావసర సరుకులను తీసుకెళ్లారు. నిత్యావసర సరుకులను బాస్ వలంటీర్ల ద్వారా అందచేస్తామన్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు వరద ముంపుతో సర్వం కోల్పోయిన బాధితులకు తమవంతు సహాయంగా బాస్ స్వచ్ఛంద సంస్థ ముందుకొచ్చి దాతల సహాయంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.

## ప్రభుత్వ భూముల పరిరక్షణకు చర్యలు : తహసీల్దార్ పద్మసుందరి

**అడ్డగుట్ట, ఆగస్టు 4 ప్రభాతవార్త:** మారేడ్‌పల్లి మండల పరిధిలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న ప్రభుత్వ భూముల పరిరక్షణకు పకడ్బందీ చర్యలు తీసు కుంటామని తహసీల్దార్ పి.పద్మసుందరి తెలిపారు. మారేడ్‌పల్లి నూతన తహసీల్దార్‌గా ఆమె శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కులం, ఆదాయం, నివాసం, ఎఫ్‌ఎంసివంటి ధృవీకరణ పత్రాల జారీలో జాప్యం జరగకుండా విలైనంత త్వరగా జారీ చేస్తామన్నారు. ఆయా ప్రాంతాల్లో ఉన్న ప్రభుత్వ ఖాళీ భూములను ఎవరైనా కబ్జా చేస్తే వెంటను తమకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. భూకబ్జా దారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

### సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా : మన్నె క్రిషాంక్

**అడ్డగుట్ట, ఆగస్టు 3 ప్రభాతవార్త:** మోండా డివిజన్ ఈస్ట్ మారేడ్‌పల్లిలో రోడ్లు,డ్రైనేజీ,పార్కులు అస్తవ్యస్థంగా ఉన్నాయని,వాటి పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలని గురువారం ఈస్ట్ మారేడ్‌పల్లి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జి.విక్రమ్, ఉపాధ్యక్షులు సుబ్రమణ్యం, కార్యదర్శి షాజీద్‌ల ఆధ్వర్యంలో మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మన్నె క్రిషాంక్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. తనదృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారంపై సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కార్యదర్శి అఖిలేశ్, క్రిష్టానందం, జ్యోతి ప్రసాద్, మహవీర్ జైన్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

**దుండిగల్, ఆగస్టు 4 ప్రభాతవార్త :** విద్యుత్ తీగలకు అడ్డుతగులుతున్న చెట్ల కొమ్మలను తొలగించడంలో భాగంగా దొమ్మరపోచంపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాలలో శనివారం (05-08-2023) విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఏఈ సురేందర్‌రెడ్డి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. 11కెవి ఐడిఎ, ఎజిఎల్ ఫీడర్ల పరిధిలోని దుర్గా కాలనీ, దొమ్మరపోచంపల్లి గ్రామం, సారేగూడేం, మాధవరావుకాలనీ, సాయిబాబాకాలనీ, మల్లన్న ఆలయం, కలిదిండి లేఅవుట్, అల్కొహోలిక్ మెటల్ కంపెనీ, మార్స్‌కంపెనీ, హెచ్‌పి పెట్రోల్‌బంక్ తదితర ప్రాంతాలలో ఉదయం 9గంల నుండి మధ్యాహ్నం 1గంల వరకు, 11కెవి గండిమైసమ్మ ఫీడర్ పరిధిలోని గండిమైసమ్మఎక్స్‌రోడ్స్, ప్రగతిస్కూల్, రాజరాజేశ్వరకాలనీ, లాల్‌బహదూర్‌నగర్ పరిసర ప్రాంతాలలో మధ్యాహ్నం 2 నుండి సాయంత్రం 5గంల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నారు. సమస్యను గుర్తించి వినియోగదారులు సహకరించాల్సిందిగా ఏఈ కోరారు.

## పేదలకు వరం సిఎం సహాయనిది : ఎమ్మెల్సీ

**దుండిగల్, ఆగస్టు 4 ప్రభాతవార్త :** నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధి బాచుపల్లికి చెందిన లద్దనూర్ సంగమ్మ అనారోగ్యంతో బాధపడుతుంది. మెరుగైన వైద్యసేవలు చేయించుకునేందుకు ఆర్థిక స్థోమత లేకపోవడంతో ప్రభుత్వవిప్, మేడ్చల్ బిఆర్ఎస్ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును ఆశ్రయించారు. స్పందించిన ఆయన ముఖ్యమంత్రి సహాయనిధి నుండి రూ,2.50లక్షల రూపాయలను మంజూరు చేయించారు. సంబంధిత ఎల్‌వోసి శుక్రవారం తన కార్యాలయంలో ఎమ్మెల్సీ బాధిత కుటుంసభ్యులకు అందజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ సిఎం సహాయనిధి నిరుపేదలకు వరంలాంటిదన్నారు. అర్హులైన పేదలు ప్రభుత్వ సంక్షేమ ఫలాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జిహెచ్‌ఎంసి కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, ఎన్‌ఎంసి కార్పొరేటర్ ఆగం పాండుముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## మతసామరస్యానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి



సిఐ కమల్‌కుమార్‌ను సన్మానిస్తున్న బిజెపి నాయకులు

**చార్మినార్, ఆగస్టు 4 ప్రభాతవార్త :** మత సామరస్యానికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని కామాటిపుర పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ కమల్‌కుమార్ అన్నారు. కామాటిపుర పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన కమల్‌కుమార్‌ను శుక్రవారం బిజెపి నాయకులు డి.ఆనంద్ గుప్తా, వెంకటాచలం తదితరులు సన్మానించారు. ఈ సందర్భంగా సిఐ కమల్ కుమార్ మాట్లాడుతూ శాంతి తోనే అభివృద్ధి సాధ్యమవుతుందని, ప్రతీ ఒక్కరూ శాంతి మత సామరస్యం కోసం పాటు పడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిజెపి నాయకులతో పాటు పలువురు పాల్గొన్నారు.

# సికింద్రాబాద్ నుంచి పోటీచేస్తా

### నాగులూరి సాయిబాబా

**సికింద్రాబాద్, ఆగస్టు 4 ప్రభాతవార్త :** పార్టీ అవకాశం కల్పిస్తే రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సికింద్రాబాద్ నియోజకవర్గం అభ్యర్థిగా పోటీచేసి విజయం సాధిస్తానని కాంగ్రెస్ నాయకుడు, ప్రముఖ సంఘసేవకుడు నాగులూరి సాయిబాబా తెలిపారు. చిలకలగూడలోని సాయిలత ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా రాజకీయలలో ఉన్నప్పటికి సామాజిక సేవా కార్యాక్రమాలపై దృష్టిసారించానని తెలిపారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తనకు సికింద్రాబాద్ నుంచి పోటీ చేయడానికిఅవకాశం ఇస్తే తప్పకుండా విజయం సాధిస్తానని చెప్పారు. తనకు కాకుండా వేరెవరికి టికెట్ ఇచ్చినా పార్టీ నిర్ణయాలకు కట్టుబడి పార్టీ విజయానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. అనంతరం నగర దళిత విభాగం అధ్యక్షుడు అచ్యుత రమేష్ బాబు మాట్లాడుతూ చిలకలగూడ వాస్తవ్యుడైన నాగులూరి సాయిబాబా పేరు చెబితే గుర్తుపట్టనివారు ఉండరని ఆపదలో ఉన్నవారికి ఆపన్న హస్తం అందించే వ్యక్తిగా నియోజకవర్గం ప్రజలకు నాగులూరి సాయిబాబా సుపరిచితుడని అన్నారు. ఎలాంటి పదవులు, బాధ్యతలు లేకుండానే అనేక సామాజిక కార్యాక్రమాలు జరుపుతున్న సాయిబాబాకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. ఇప్పటి వరకు సికింద్రాబాద్ నియోజకవర్గానికి చెందిన వ్యక్తి శాసనసభ్యుడు కాలేదని, సాయిబాబాకు సహకారం అందించి శాసనసభ్యుడిని చేసి సికింద్రాబాద్ నియోజకవర్గం అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. కార్యాక్రమంలో కమలాకర్, రాజు, ప్రవీణ్‌కుమార్, అరుణ్‌కుమార్, ఆంజనేయులు, ప్రమోద్, సతీష్, రవిశంకర్, శ్రీను పాల్గొన్నారు.

## ఫాక్స్‌సాగర్ నుండి వెళ్లే పైపులైన్ పనులు ఆపాలి

**జీడిమెట్ల, ఆగస్టు 4 ప్రభాతవార్త :** ప్లాన్ మార్చి చేస్తున్న పైపులైన్ ఆపాలని కోరుతూ సుభాష్‌నగర్ డివిజన్‌లోని వివిధ కాలనీలవాసులు శుక్రవారం మాజీకార్పొరేటర్ సురేష్‌రెడ్డిని ఆయన కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఫాక్స్‌సాగర్ పైపులైన్ పనులు ప్లాన్ మార్చి కొనసాగిస్తున్నారని, ప్రస్తుతం పనులు నడుస్తున్న ప్రకారం పైపులైన్ వేస్తే చాల కాలనీలవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోంటామన్నారు. స్పందించిన సురేష్‌రెడ్డి మాట్లాడుతూ విషయాన్ని ఎమ్మెల్సీ దృష్టికి తీసుకెళ్ళి కాలనీలవాసులకు ఇబ్బందులు తలెత్తకుండా పైపులైన్ నిర్మాణాన్ని జరిగేటట్లు కృషి చేస్తానన్నారు.



మాజీ కార్పొరేటర్ సురేష్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

# కారుపై కూలిన చెట్టు - అదృష్టవశాత్తు బయటపడ్డ ఐదుగురు



కారుపై కూలిన చెట్టును పరిశీలిస్తున్న కార్పొరేటర్ పవన్‌కుమార్

**ఎల్.బి.నగర్, అగస్టు 4 ప్రభాతవార్త:** ఓ కారుపై వేపచెట్టు కూలి పడడంతో కారు ఉజ్జునుజ్జయింది. కారులో ఉన్న ఐదుగురు అదృష్టవశాత్తు ఎటువంటి గాయాలుకాకుండా బయటపడ్డారు. ఈ సంఘటన కొత్తపేట డివిజన్ మారుతి నగర్ జైన్‌మందిర్ ఎదురుగా చోటుచేసుకుంది. జైన్‌మందిర్ వద్దకు తన భార్యా పిల్లలతో గౌతమ్‌చంద్ అనే వ్యక్తి తన కారులో వచ్చాడు. అప్పుడే జైన్ మందిర్ ముందు ఉన్న భారీ వేపచెట్టు వేర్లతో సహా అక్కడ నిలిపిన కారుపై

## అధికారులను అప్రమత్తం చేసిన కార్పొరేటర్

పడింది. ఈ ప్రమాదంలో కారు వెనక భాగం పూర్తిగా ఉజ్జునుజ్జయింది. అదృష్టవశాత్తు ఈ ప్రమాదంలో కారులో ఉన్న అతని భార్య పిల్లలకు ఎటువంటి ప్రమాదం జరగలేదు. భారీ వృక్షం కారుపై కూలిపోవడంతో స్థానికులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. సంఘటనకు సంబంధించి కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ పవన్‌కుమార్‌కు సమాచారం అందించడంతో ఆయన వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని వెంటనే జోనల్‌కమిషనర్, ఉపకమిషనర్లకు సమాచారం అందించారు. వెంటనే డిఆర్ఎఫ్ బృందం, విద్యుత్‌శాఖ అధికారులు సిబ్బందిని కూడా సంఘటన స్థలానికి పిలిపించిన కార్పొరేటర్ దగ్గరుండి చెట్టునీ కొట్టించి అక్కడినుండి తీయించారు. తెగిపోయిన విద్యుత్ తీగలను సరి చేయించారు. ఇటువంటి సంఘటనలు జరిగినప్పుడు అధికారులు వెంటనే స్పందించారని కార్పొరేటర్ తెలిపారు. కొత్తపేట డివిజన్ పరిధిలో సంవత్సరాల తరబడి కూలిపోయే విధంగా ప్రమాద ప్రమాదకరంగా ఉన్న చెట్లను గుర్తించి ఎటువంటి ప్రమా దాలు జరగక ముందే తొలగించాలని కార్పొరేటర్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. సుమారు 5 గంటల పాటు విద్యుత్ అంతరాయం ఏర్పడగా విద్యుత్ శాఖ అధికారులు అక్కడికి చేరుకొని మరమ్మతులు చేపట్టి విద్యుత్‌ను పునరుద్ధరించారు.

## వరద ముంపు సమస్యలను శాశ్వతంగా పరిష్కరిస్తున్న మంత్రి : తీగల విక్రంరెడ్డి

**సరూర్‌నగర్, ఆగస్టు 4 ప్రభాతవార్త:** మీర్‌పేట్ కార్పొరేషన్‌కు సంబంధించిన కాలనీల్లో వరద ముంపు సమస్యలను శాశ్వతంగా పరిష్కరించడానికి రాష్ట్ర మంత్రి సబితాఇంద్రారెడ్డి ఎస్ఎన్‌డిపి 2వ విడతపనుల్లో రూ.35కోట్ల అంచనా వ్యయంతో పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకుంటున్నందుకు డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి హర్షం వ్యక్తం చేసారు. 2వ విడత కింద కార్పొరేషన్‌లోని దీన్‌దయాళ్‌నగర్ కాలనీ నుండి సంద చెరువు వరకు, విజయ హోమ్స్, ఓంసాయినగర్, ఆదిత్యనగర్, టికెఆర్ కాలేజీ సౌత్ గేట్ మీదుగా ఆర్ఎన్‌రెడ్డినగర్, నందిహిల్స్ వరకు చేపట్టాల్సిన పనులను త్వరలో ప్రారంభించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. వరద ముంపు సమస్యలకు శాశ్వత పరిష్కారం చేస్తున్న మంత్రికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## డివిజన్ సమగ్రాభివృద్ధికి చర్యలు : కార్పొరేటర్ శ్వేత

**సైదాబాద్, ఆగస్టు 4 ప్రభాతవార్త:** ఐఎస్ సదన్ డివిజన్ సమగ్రాభివృద్ధికి చర్యలు చేపడుతున్నామని కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్‌రెడ్డి అన్నారు. డివిజన్‌లోని బాలాజినగర్, ఇంద్రప్రస్త కాలనీలలో పర్యటించిన అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీవాసుల కోరిక మేరకు నాలా పనులు, రోడ్లకు మరమ్మత్తు పనులు త్వరలోనే చేపడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఇ అన్సారీ తదితరులు పాల్గొన్నారు.

## విద్యాప్రమాణాలపై డిప్యూటీ మేయర్ పరిశీలన

**సరూర్‌నగర్, ఆగస్టు 4 ప్రభాతవార్త:** బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని బడంగ్‌పేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 9, 10 తరగతుల విద్యార్థుల విద్యా ప్రమాణాలపై డిప్యూటీ మేయర్ ఇబ్రాం పరిశీలన జరిపారు. శుక్రవారం పాఠశాలను సందర్శించిన ఆయన విద్యార్థుల ప్రగతిపై ఆరా తీశారు. ఈ సందర్భంగా పలుప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టే ప్రయత్నం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్య ప్రాధాన్యతను వివరించి విద్యార్థులకు చక్కగా చదువుకొని ఉన్నత శిఖరాలకు బాటలు వేసుకోవడం ద్వారా కన్న తల్లిదండ్రుల కలలను నెరవేర్చాలని సూచించారు.

## బాలాపూర్ కొత్త ఎమ్మార్వోగా మాధవీరెడ్డి

**సరూర్‌నగర్, ఆగస్టు 4 ప్రభాతవార్త:** బాలాపూర్‌కు నూతన మండల రెవెన్యూ అధికారిగా కె.మాధవీరెడ్డి బాధ్యతలు చేపట్టారు. ఎమ్మార్వో మాధవీరెడ్డి గతంలో తిరుమలగిరి, మారేడ్‌పల్లి మండలాలకు తహసీల్దార్‌గా పని చేశారు. బాలాపూర్‌కు వచ్చిన ఆమె గురువారం సాయంత్రం ఛార్జ్ తీసుకున్నారు. బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఆమె ప్రభాతవార్త ప్రతినిధితో మాట్లాడుతూ పారదర్శకంగా బాధ్యతలు నిర్వహిస్తామనీ రెవెన్యూ సంబంధిత సమస్యలు, అక్రమణలు ఉంటే తన దృష్టికి తేవచ్చని స్పష్టం చేశారు.

## నులి పురుగుల నివారణతోనే సంపూర్ణ అరోగ్యం : కార్పొరేటర్ భాగ్యలక్ష్మి



చిన్నారులకు మందులు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ భాగ్యలక్ష్మి

**మలక్‌పేట, ఆగస్టు 4 ప్రభాతవార్త :** నులి పురుగుల నివారణతోనే సంపూర్ణ అరోగ్యం సాధ్యమని మూసారాంబాగ్ డివిజన్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా శాలివాహననగర్ యుపిహెచ్‌సి ఆసుపత్రిలో చిన్నపిల్లలకు అల్బెండజోల్ మందులను ఆమె పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నారుల ఆరోగ్య సంరక్షణకు అందరూ తప్పనిసరిగా మందులు వాడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ తరుణ్, సిబ్బంది మమత, అపర్ణ, సుజాత, మధు, చందు, సందీప్, సంతోష్, మల్లేష్, ఎస్ఎఫ్ఎ ముజీబ్, అంగన్‌వాడి టీచర్ రాధ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకులను నిర్బంధించిన పోలీసులు

**ఎల్.బి.నగర్, అగస్టు 4 ప్రభాతవార్త:** శాంతియుత వాతావరణంలో నిరుద్యోగ భృతి కోసం కార్యక్రమాన్ని నిర్వహిస్తుంటే పోలీసులు అరెస్టు చేయడం అన్యాయమని యువజన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు చిలుకా ఉపేందర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆర్కేపురం డివిజన్ తెలంగాణయూత్ కాంగ్రెస్ పిలుపు మేరకు నిరుద్యోగ భృతి చెల్లించాలని అసెంబ్లీ ముట్టడికి వెళ్లకుండా ఉపేందర్‌రెడ్డితో పాటు పలువురు యువజన కాంగ్రెస్ నాయకులను చైతన్యపురి పోలీసులు అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. పోలీసులు ముందస్తు అరెస్టు చేయడం అన్యాయమని చిలుక ఆగ్రహం వ్యక్తం చేశారు. అరెస్టయిన వారిలో వంగాల శ్రీకాంత్‌రెడ్డి శ్రీధర్, హరి, శ్రావణ్, విజయ్, అనుదీప్, ఐతగోని శివగౌడ్, శ్రీనాథ్, నగేష్, రాజు తదితరులు ఉన్నారు.

## రాష్ట్ర స్థాయి టేబుల్ టెన్నిస్ టోర్నీ ప్రారంభం



ఉప్పల్‌లో రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్ టోర్నీ ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బేతి, సిఐ గోవిందరెడ్డి, బ్రదర్ జోసెఫ్ తదితరులు

**ఉప్పల్, జూలై 4 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర స్థాయి టేబుల్ టెన్నిస్ టోర్నీ క్రీడలు శుక్రవారం ఉప్పల్‌లోని లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో ఘనంగా ప్రారంభం అయ్యాయి. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, సిఐ ఆర్.గోవిందరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి మాట్లాడుతూ మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో ఉపయోగపడుతాయని, విద్యార్థులు చదువుతోపాటు, క్రీడల్లో కూడా రాణించాలని సూచించారు. సిఐ ఆర్.గోవింద రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రెవ.బ్రదర్ జోసెప్; బ్రదర్ అరుణ్ ప్రకాష్, పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

## వర్షాకాలంలో ఇబ్బందులు రాకుండా చర్యలు



ఓల్డ్ నేరెడ్‌మెట్ ప్రాంతంలో పర్యటిస్తున్న కార్పొరేటర్ శ్రావణ్..

**నేరెడ్‌మెట్, ఆగస్టు 4 ప్రభాతవార్త:** డివిజన్ పరిధిలోని ప్రజలకు వర్షాకాలంలో ఇబ్బందులు రాకుండా ప్రత్యేక ప్రణాళికలు చేపడతామని కార్పొరేటర్ శ్రావణ్ పేర్కొన్నారు. ఓల్డ్ నేరెడ్‌మెట్‌లోని పలు ప్రాంతాల్లో ఆయన నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులతో కలసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో ప్రజలు వర్షపు నీటి కారణంగా ఇబ్బందులు పడకుండా సంబంధిత అధికారులకు సూచించడం జరిగిందన్నారు. ఓల్డ్ నేరెడ్‌మెట్‌లోని సెయింట్ ధామస్ రోడ్డులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీని తిరిగి నిర్మించడానికి ప్రతిపాదనలు ఏర్పాటు చేయాలని, పనిచేయని వీధి దీపాలను వెంటనే బాగు చేయాలని అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, అధికారులు పాల్గొన్నారు.

## రేపు ఆటోనగర్ కర్నాటి గార్డెన్స్‌లో జాతీయ చేనేత దినోత్సవం

**ఎల్.బి.నగర్, అగస్టు 4 ప్రభాతవార్త:** జాతీయ చేనేత దినోత్సవాన్ని ఈనెల 6వ తేదీ ఆదివారం ఉదయం పది గంటలకు ఆటోనగర్ లోని కర్నాటి గార్డెన్స్ లో నిర్వహిస్తున్నట్లు రంగారెడ్డి జిల్లా చేనేత విభాగం కన్వీనర్ బొమ్మ రఘురాం నేత తెలిపారు. శుక్రవారం నాగోల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జాతీయ చేనేత దినోత్సవాన్ని విజయవంతం చేసేందుకు రాష్ట్ర జిల్లా నియోజకవర్గాల నుంచి పెద్దయించిన చేనేత విభాగం నాయకులు కార్యకర్తలు కార్మికులు పద్మశాలి సంఘం కుల బాంధవులు పెద్ద ఎత్తున తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. రాజ్యసభ సభ్యుడు బిజెపి ఓబీసీ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కే.లక్ష్మణ్, బిజెపి ఎన్నికల ప్రచార కమిటీ అధ్యక్షుడు ఈటల రాజేందర్, జిల్లా బిజెపి అధ్యక్షుడు సామ రంగారెడ్డి, బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకుడు కటకం నర్సింగరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తుళ్ళ వీరేందర్‌గౌడ్ ముఖ్య అతిథులుగా ఈ కార్యక్రమంలో పాల్గొని సందేశం ఇస్తారని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు పులుగం రాములు నేత, పోట్టబత్తిని జ్ఞానేశ్వర్, దుస్సా యాదగిరి, వంగరి బాల నరసింహ నేత, గట్టు రవినేత, కర్నాటి మాధవి, చిలుకూరి మాధవి పాల్గొన్నారు.

## ఉప్పల్‌లో నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

**ఉప్పల్, జూలై 4 ప్రభాతవార్త :** ఉప్పల్ సబ్‌స్టేషన్ పరిధిలోని హెచ్ఎండిఏ పరిధిలో శనివారం విద్యుత్ మరమ్మతులు చేపడుతున్న దృష్ట్యా విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని ఎఇ కిరణ్‌కుమార్ తెలిపారు. హెచ్ఎండిఏ ఫీడర్ పరిధిలో ఉదయం 10గంటలనుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఉప్పల్ భగాయత్‌లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని తెలిపారు. అదే విధంగా 11 కెవి విజయపురికాలనీ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం రెండు గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని ఆయన తెలిపారు. ప్రజలు ఈ అసౌకర్యాన్ని గమనించాలని సూచించారు.

## ప్రభుత్వ పాఠశాలలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం..

**నేరెడ్‌మెట్, ఆగస్టు 4 ప్రభాతవార్త:** జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని నేరెడ్‌మెట్ డివిజన్ పరిధిలోని సప్తగిరి కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించారు. కార్యక్రమంలో మల్కాజిగిరి సర్కిల్ బిఆర్ఎస్ ఉపాధ్యక్షులు కొత్తపల్లి ఉపేందర్‌రెడ్డి పాల్గొని విద్యార్థులకు మందుల పంపిణీ చేసారు. చిన్నారుల్లో సరైన సమయాల్లో సరైన మందులను వాడడం వల్ల నులి పురుగులను నివారించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో డిపిహెచ్ఓ శేష పద్మ, డాక్టర్ కపూర్, సూపర్‌వైజర్ ప్రకాష్, సత్యనారాయణ రెడ్డి, మాధవి, ప్రసాద్, చెన్నారెడ్డి, మహేష్, రఘుపతిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## నల్ల పోచమ్మ ఆలయాభివృద్ధికి కృషి : లక్ష్మారెడ్డి



నల్ల పోచమ్మ ఆలయంలో లక్ష్మారెడ్డిని సన్మానిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

**రామంతాపూర్, జూలై 4 ప్రభాతవార్త :** రామంతాపూర్ వెంకట్‌రెడ్డినగర్‌లోని నల్ల పోచమ్మ ఆలయాన్ని శుక్రవారం బిఆర్ఎస్ సీనియర్ నేత బండారి లక్ష్మారెడ్డి సందర్శించారు. ఆలయ కమిటి చైర్మన్ గడ్డం సాయికిరణ్, అధ్యక్షుడు ఆవుల సుధాకర్, ప్రధాన కార్యదర్శి పి.అనిల్‌గౌడ్ తదితరుల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఆలయాల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామన్నారు. నల్ల పోచమ్మ ఆలయాన్ని సర్వంగా సుందరంగా తీర్చిదిద్దాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి నేతలు నవీన్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, పి.హనుమంతరావు, పి.శంకర్, అరవింద్, యాదయ్య, యాకాంతరావు, గడ్డం వెంకటసాయి తదితరులు పాల్గొన్నారు.

## రైతుల అభ్యున్నతికి సిఎం కెసిఆర్ కృషి : చైర్‌పర్సన్ అనితానాయక్

**మలక్‌పేట, ఆగస్టు 4 ప్రభాతవార్త :** సిఎం కెసిఆర్ రైతుల అభ్యున్నతికి ఎంతో కృషి చేస్తున్నారని హైదరాబాద్ నగర వ్యవసాయ కమిటీ చైర్‌పర్సన్ అనితానాయక్ పేర్కొన్నారు. రాష్ట్రంలో రైతులకు రుణ మాఫీ చేయాలని సిఎం కెసిఆర్ ఆదేశించడంతో చైర్‌పర్సన్ అనితానాయక్ ఆధ్వర్యంలో మలక్‌పేట మహబూబ్ మాన్షన్ మార్కెట్‌లో జరిగిన కార్యక్రమంలో కెసిఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు మేలు జరిగే విధంగా సిఎం కెసిఆర్ గొప్ప నిర్ణయం తీసుకున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ భూమేష్, డైరెక్టర్లు మైల రవికాంత్, బట్కిరి విద్యానంద్, రాముయాదవ్, నరేష్, యాదగిరి, లలిత, సల్మాన్‌ఖాన్, అభిషేకం, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే ధ్యేయంగా కేసీఆర్ పాలన



సిఎం కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

**హయత్‌నగర్, ఆగస్టు 4 ప్రభాతవార్త:** బీఆర్ఎస్ ప్రభుత్వం రైతు సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తోందని... 19వేల కోట్ల రుణలను మాఫీ చేయడం ద్వారా ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు బాంధవుడిగా నిలిచారని ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. రైతులకు రుణమాఫీ ప్రకటించిన నేపథ్యంలో శుక్రవారం అన్మగల్ హయత్‌నగర్‌లో రైతులు కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడుతూ... రుణాలను మాఫీ చేయడదంతో రాష్ట్ర వ్యాప్తంగా రైతులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. దేశంలోని ఏ ఇతర రాష్ట్రాలలో తెలంగాణ మాదిరిగా రైతుకు అనువైన ప్రభుత్వం లేదన్నారు. ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయడం ద్వారా కార్మికులు కూడా సంతోషంగా ఉన్నారని తెలిపారు. ముఖ్యమంత్రి అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేస్తున్నారని వివరించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సామతిరుమల్‌రెడ్డి, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు చెన్నగోని శ్రీధర్‌గౌడ్, నాయకులు బోడబిక్షపతి, భాస్కర్ సాగర్, స్కైలాబ్, రాకేష్, మధు, ఇంద్రకరణ్‌రెడ్డి పాల్గొన్నారు.

## కెసిఆర్ నాయకత్వంలో గుణాత్మక అభివృద్ధి

**ఎల్.బి.నగర్, అగస్టు 4 ప్రభాతవార్త:** తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలిపి, గుణాత్మక ప్రగతి కార్యాచరణను అమలు చేస్తున్న సిఎం కెసిఆర్ అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నారని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమైన సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి సిఎం కెసిఆర్‌ను కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రైతు సంక్షేమం, ప్రజా సంక్షేమం దిశగా మరోసారి పలు ప్రగతి నిర్ణయాలు తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ధన్యవాదాలు తెలిపారు. ఇటీవల కేబినెట్ తీసుకున్న పలు నిర్ణయాలతో పాటు, బుధవారం రైతు రుణమాఫీ నిర్ణయానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రైతు రుణమాఫీతో పాటు హైదరాబాద్‌లో మెట్రో రైలు విస్తరణ, నోటరీ ఆస్తుల క్రమబద్ధీకరణ నిర్ణయం, అభివృద్ధి, సంక్షేమ నిర్ణయాల నేపథ్యంలో ప్రజల నుంచి అపూర్వస్పందన లభిస్తుందన్నారు.

## విద్యార్థులకు ఉచిత బస్ పాస్‌ల పంపిణి



ఉచిత బస్ పాస్‌లను పంపిణీ చేస్తున్న డిసిసి అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి

**సరూర్‌నగర్, ఆగస్టు 4 ప్రభాతవార్త:** రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డిసిసి) అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో మహేశ్వరం నియోజకవర్గంలోని మహేశ్వరం, కందుకూరు టిఎస్ మోడల్ స్కూల్స్ విద్యార్థులకు ఉచిత ఆర్టీసి బస్సు పాస్‌ల పంపిణీ నిర్వహించారు. శుక్రవారం ఆయా పాఠశాలల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో సుమారు 200 మంది విద్యార్థులకు బస్ పాసులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల సంక్షేమానికి, పాఠశాలల అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు.

## మద్యం దుకాణాలకోసం 18లోగా దరఖాస్తు చేసుకోవాలి : ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మణ్‌గౌడ్

**హయత్‌నగర్, ఆగస్టు 4 ప్రభాతవార్త:** నూతన ఎక్సైజ్ పాలసీలో భాగంగా రానున్న రెండేళ్లకుగాను మద్యం దుకాణాల లైసెన్సుల మంజూరి కోసం ఈనెల 18లోగా దరకాస్తులు చేసుకోవాలని హయత్‌నగర్ ఎక్సైజ్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మణ్‌గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... హయత్‌నగర్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో మొత్తం 28 మద్యం దుకాణాల ఏర్పాటుకు అనుమతి ఉన్నట్లు తెలిపారు. అందులో 4 ఎస్సీలకు, 3 బీసీ వర్గానికి రిజర్వు అయ్యాయని, మిగతా 21 ఓపెన్ కెటగిరీలో ఉన్నాయన్నారు. వీటికి సంబంధించి ఈనెల 4 నుంచి 18 వరకు దరకాస్తు చేసుకోవాలని సూచించారు. అభ్యర్థులు 2 లక్షల నాన్‌రిఫండబుల్ డీడీతో సహా సంబంధిత దృవీకరణ పత్రాలను జతపరచాలన్నారు.

## రూ.14 లక్షల వ్యయంతో పైపులైన్ పనులు



అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ శాంతిశేఖర్ తదితరులు

**నాచారం, అగస్టు 4 ప్రభాతవార్త:** నాచారం డివిజన్ పరిధిలోని బాబానగర్ లో రూ.11లక్షల వ్యయతో వర్షపు నీటి డ్రైనేజీ పైపులైన్ పనులను శుక్రవారం కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఈ నాలా ఓపెన్‌గా ఉండటంతో చెత్తాచెదారం వేయడంతో వర్షపు నీరు డ్రైనేజీ నీరు పేరుకుపోవడంతో ప్రతి వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఈ నాలా ద్వార నీరు సావార్కర్ నగర్, సంస్కృతి హిల్స్‌లోకి వెళ్లి అక్కడ వచ్చి చేరుతుందన్నారు. సుమారు 20 సంవత్సరాల నుంచి ఉన్న ఈ సమస్యను పరిష్కరించడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారని కార్పొరేటర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ.లింగారావు, వర్క్ఇన్స్‌పెక్టర్ విజయకుమార్, నాయకులు సాయిజన్ శేఖర్, కట్ట బుచ్చన్నగౌడ్, బాలమని, కామేశ్వరీ, సంతోష్, మురళీ, షహీన్ బేగం, సంతోష్, మహేష్, శేఖర్‌రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు రుణ మాఫీ అభినందనీయం : ముద్దగౌని



కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న రామ్మోహన్‌గౌడ్, మాజీ కార్పొరేటర్లు

**వనస్థలిపురం, ఆగస్టు 4 ప్రభాతవార్త :** సిఎం కెసిఆర్ ఇచ్చిన హామీ మేరకు రైతులు తీసుకున్న పంట రుణాలను లక్ష రూపాయల వరకు మాఫీ చేస్తామని ప్రకటించడంతో బిఎన్‌రెడ్డి నగర్ మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మిప్రసన్న రామ్మోహన్‌గౌడ్ ఆధ్వర్యంలో వనస్థలిపురం రైతు బజార్‌వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎల్బీనగర్ నియోజకవర్గ బిఆర్ఎస్ ఇంచార్జి ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్, మాజీ కార్పొరేటర్లు వజీర్ ప్రకాష్‌గౌడ్, సామ రమణారెడ్డి, జిన్నారం విఠల్‌రెడ్డి, గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ కత్తుల రాంబాబు ముఖ్య అతిథులుగా పాల్గొని కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా రామ్మోహన్‌గౌడ్ మాట్లాడుతూ సిఎం కెసిఆర్ ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు రైతులు తీసుకున్న పంట రుణాలను లక్ష రూపాయల వరకు మాఫీ చేస్తామని ప్రకటించడం హర్షణీయమన్నారు.

## రాష్ట్ర ప్రజలను మోసం చేయడమే బిఆర్ఎస్ ఎజండా: సామ రంగారెడ్డి



లింగోజిగూడలో పర్యటిస్తున్న సామ రంగారెడ్డి

**సైదాబాద్, ఆగస్టు 4 ప్రభాతవార్త:** ప్రజలను మోసం చేయడమే బిఆర్ఎస్ అజండాగా పెట్టుకుందని బిజెపి రంగారెడ్డి జిల్లా అర్బన్ అధ్యక్షుడు సామ రంగారెడ్డి అన్నారు. లింగోజిగూడ డివిజన్‌లోని త్రిమూర్తి కాలనీ, ఓల్డ్ విలేజి, కుమ్మరి బస్తీ, కామేశ్వర్‌రావు కాలనీ, తపోవన్ కాలనీలలో పర్యటించి స్థానిక సమస్యలు పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల కోసమే శంకుస్థాపనలతో హడావిడి చేస్తుందన్నారు. పేదల ఇండ్ల నిర్మాణం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద రాష్ట్ర ప్రభుత్వానికి నిధులు కేటాయించినప్పటికి తన వాటి కింద రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయలేదని ఆయన విమర్శించారు. ఎల్‌బినగర్‌లో 70 వేలకు పైగా డబుల్ బెడ్ రూం ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకోగా కేవలం 1300 మాత్రమే నిర్మిస్తున్నారని, అవికూడా బిఆర్ఎస్ నాయకులకే దక్కాయన్నారు. ఎన్నికలు సమీపిస్తున్నందునే రివ్యూ పేరిట దరఖాస్తు దారులకు ఫోన్‌లు చేస్తూ నాటకానికి తెరలేపారని ఆయన విమర్శించారు. అర్హులందరికి డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 7వ తేదీన బిజెపి ఆధ్వర్యంలో ఇందిరా పార్క్ వద్ద జరిగే మహాధర్నాకు ప్రతి ఒక్కరు తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో విజయ్‌భాస్కర్, నాగరాజు, కుమార్, గట్టు రవి, కాకి గంగాధర్‌గౌడ్, కృష్ణంరాజు, రాకేష్, కిరణ్, ప్రవీణ్‌గౌడ్, హరిప్రసాద్, జగదీష్, కృష్ణగౌడ్, సాయియాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు రుణమాఫీ పట్ల రైతులు హర్షం



కెసిఆర్ ఫ్లెక్సీకి పాలాభిషేకం చేస్తున్న రైతు

**సరూర్‌నగర్, ఆగస్టు 4 ప్రభాతవార్త:** రైతులకు రుణ మాఫీ ప్రక్రియ ప్రారంభం కావడంతో రైతుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. రూ.లక్ష లోపు రుణ మాఫీ చేస్తానని సిఎం కెసిఆర్ ప్రకటించి అమలు చేయిస్తున్న నేపథ్యంలో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు మాదన్నపేట్ బ్రాంచ్ ఆవరణలో పలువురు రైతులు సిఎం కెసిఆర్ ఫ్లెక్సీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్, భాగ్యనగర్ రైతు సేవా సహకార సంఘం సిఇఓ అలిస్ రేబెక, సిబ్బంది, పలువురు రైతులు పాల్గొన్నారు.

## డివిజన్ సమస్యలను పరిష్కరిస్తా : లచ్చిరెడ్డి



కాలనీవాసులను అడిగి సమస్యలను తెలుసుకుంటున్న కార్పొరేటర్ లచ్చిరెడ్డి

**వనస్థలిపురం, ఆగస్టు 4 ప్రభాతవార్త :** బి.యన్.రెడ్డి.నగర్ డివిజన్ గాయత్రీ నగర్ బ్యాంక్ కాలనీలో కాలనీవాసుల విజ్ఞప్తి మేరకు డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి కాలనీలో పర్యటించి సమస్యలపై చర్చించారు. కాలనీలోని ప్రధాన సమస్యలైనా రోడ్లు, డ్రైనేజ్, వీధిదీపాలు, త్రీ ఫేజ్ కరెంట్ గురించి కాలనీవాసులు కార్పొరేటర్‌ను కోరారు. ఇందుకు స్పందించిన కార్పొరేటర్ త్వరలోనే సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కారమయ్యే విధంగా కృషి చేస్తానని హామీనిచ్చారు. కార్యక్రమంలో ఏఈ రాకేష్, కాలనీ అధ్యక్షురాలు సరస్వతి, సభ్యులు ఉపేందర్, రమేష్, మనోహర్, హేమలత, గాయత్రి, ప్రసన్న, అంజిరెడ్డి, గోపాల్ తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులు మేధో సంపత్తిని పెంపొందించుకోవాలి : శ్రీనాథ్‌రెడ్డి



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న శ్రీనాథ్‌రెడ్డి, నరేష్‌రెడ్డి తదితరులు

**మలక్‌పేట, ఆగస్టు 4 ప్రభాతవార్త :** విద్యార్థులు మేథో సంపత్తిని పెంపొందించుకోవాలని ఓయుఅకాడమిక్ ఆడిట్ సెల్ జాయింట్ డైరెక్టర్ ఎం.శ్రీనాథ్‌రెడ్డి, ప్రొఫెసర్ గడ్డం నరేష్‌రెడ్డి, బ్రహ్మచారి, సత్య చైతన్య స్వామీజీలు పేర్కొన్నారు. మూసారాంబాగ్‌లోని అవంతి డిగ్రీ కళాశాలలో ఫ్రెషర్స్ విద్యార్థులకు నిర్వహించిన ఆరంబ్ -2023 ఓరియంటేషన్ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాధారణ వ్యక్తులు 2 శాతం నుండి 3 శాతం, తెలివైనవారు 5 శాతం మేధస్సును ఉపయోగించుకుంటున్నారని పూర్తి స్థాయిలో మేధస్సును సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత శిఖరాలను చేరుకోవాలన్నారు. విద్య అనేది ఎంతో శక్తివంతమైనదని దానితో మంచి శక్తి సామర్థ్యాలు పెంపొందుతాయన్నారు. అనంతరం కళాశాల హెచ్ఆర్ డైరెక్టర్ జయప్రద, ప్రిన్సిపల్ డాక్టర్ వెంకటేశ్వరావులు మాట్లాడుతూ విద్యార్థులకు పాఠ్యాంశాలతోపాటు అన్ని అంశాలపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ అప్పారావు, ఇంచార్జి మోహన్ పాల్గొన్నారు.

## రోడ్లను ఆక్రమించి వేసిన ర్యాంపులు, మెట్లను తొలగించుకోవాలి : కార్పొరేటర్

**హయత్‌నగర్, ఆగస్టు 4 ప్రభాతవార్త:** రోడ్ల నిర్మాణంలో కాలనీవాసులు సహకరించాలని... రోడ్లను ఆక్రమించి వేసిన ర్యాంపులు, మెట్లను తొలగించాలని జీహెచ్ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి సూచించారు. డివిజన్ పరిధి హయత్‌నగర్ ప్రాంతంలోని వినాయక్‌నగర్ కాలనీలో 34 లక్షలతో చేపట్టిన రోడ్డు పనులను ఆయన కాలనీ సంక్షేమ సభ్యులతో కలిసి శుక్రవారం పరిశీలించారు. ఈసందర్భంగా రోడ్డు పనులకు అడ్డుగా ఉన్న ర్యాంపులు, మెట్లను ఇంటి యజమాలను తొలగించుకోవాలన్నారు. రోడ్డు పనులకు కాలనీ సంక్షేమ సభ్యులు, కాలనీవాసులు ఎలాంటి అడ్డంకులు సృష్టించరాదన్నారు. అధికారులు నాణ్యత ప్రమాణాలు పాటించి రోడ్ల పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తిచేయాలన్నారు. కార్యక్రమంలో కాలనీ ప్రతినిధులు సీతారామశర్మ, లక్ష్మణ్, విష్ణుమూర్తి, రవీందర్ రెడ్డి, పాతూరి శ్రీధర్, పారందసాయి, కదారి యాదగిరి పాల్గొన్నారు.